ప్రజాశక్తి

ఆదివారం 19 మార్చి 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

ఎసిపితో మాట్లాడుతున్న డివి.కృష్ణ, ఎన్.సిహెచ్.శ్రీనివాస్; పక్క చిత్రాల్లో మృతులు చోటుసింగ్, జితేంద్రసింగ్

ఎన్‌టిటిపిఎస్‌లో ఇద్దరు కార్మికులు దుర్మరణం

వార్త మెయిన్లో

రైతన్నను ముంచాయి...

భారీ వర్షాలతో నేలరాలిన మామిడి, మొక్కజొన్న • తడిసిన మిర్చి, మినుము

వీరులపాడులో మిర్చిపై పరదాలు కప్పుతున్న రైతులు

వత్సవాయిలో మొక్కజొన్నను పరిశీలిస్తున్న నేతలు

ప్రజాశక్తి - నందిగామ, కంచికచర్ల, పెనుగంచిప్రోలు, వీరులపాడు, వత్సవాయి, విజయవాడ రూరల్, గుడ్లవల్లేరు : ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో శనివారం భారీ వర్షం కురిసింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురవడంతోపాటు ఈదురుగాలులు వీచాయి. దీంతో పలు మండలాల్లో మిర్చి, మొక్కజొన్న, మినుము పంటలు దెబ్బతిన్నాయి. మిర్చి, మొక్కజొన్న రైతులకు అపారమైన నష్టం వాటిల్లింది. మామిడి కాయలు నేల రాలాయి. నందిగామ, కంచికచర్ల, పెనుగంచిప్రోలు, వీరులపాడు, వత్సవాయి మండలాల్లో మిర్చి, మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. కల్లాల్లో ఉన్న మిర్చి కాపాడుకునేందుకు రైతులు పట్టాలతో ఉరుకులు పరుగులు పెట్టారు. అయినా ఫలితం లేకుండాపోయింది. కొన్నిచోట్ల కప్పిన పట్టాలు ఈదురు గాలులతో ఎగిరిపోవడంతోపాటు పట్టాలు అందుబాటులో లేకపోవడంతో వర్షం నీరు చేరి మిర్చి తడిసిపోయింది. కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. కళ్ల ముందే పంట తడిసిపోతుంటే ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో రైతులు ఉన్నారు. ఇప్పటికే రైతులు లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టారు. తడిసిన మిర్చి రంగు మారుతుందని, ధర కూడా పూర్తిగా పడిపోయి మార్కెట్లో రూ.5 వేలు కూడా ధర పలకదని ఆందోళన చెందుతున్నారు. మొక్కజొన్న పంట కూడా ఈదురు గాలులకు పూర్తిగా వాలిపోయింది. (మిగతా 6లో)

సిఎం సారూ...హామీలను మరిచారు....

• అడుగు ముందుకుపడని వినగడప కట్టలేరు వాగు బ్రిడ్జి నిర్మాణం

• అసంపూర్తిగా తెల్లదేవరపల్లి పైలెట్ ప్రాజెక్ట్ • కిడ్నీవ్యాధితో గిరిజన తండాల్లో మరణమృదంగం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరులో ఆదివారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి పర్యటించనున్నారు. ఆయనకు తిరువూరు నియోజకవర్గంలో నెలకొన్న అనేక సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. తిరువూరులో జరిగిన 2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారసభలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విస్సన్నపేట మండలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన తెల్లదేవరపల్లి పైలెట్ ప్రాజెక్టు పనులు పూర్తి చేసి అన్ని గ్రామాల ప్రజలకు తాగునీరు, నూతిపాడు ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. మరో ప్రధానమైన సమస్య గంపలగూడెం మండలం వినగడప కట్టలేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి (మిగతా 6లో)

నేడు తిరువూరులో సిఎం సభ

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదివారం ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో పర్యటించనున్నారు. 'జగనన్న విద్యా దీవెన' పథకం కింద నాలుగో విడద నిధులను విద్యార్థులకు విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా తిరువూరు మార్కెట్ యార్డు సమీపంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు (మిగతా 6లో)

కిడ్నీవ్యాధిని శాశ్వతంగా అరికట్టాలి

• ధర్నాలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ

• హామీలపై తిరువూరు సభలో సిఎం స్పష్టత ఇవ్వాలి

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎ.కొండూరు మండలంలో కిడ్నీ వ్యాధిని శాశ్వతంగా అరికట్టాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ డిమాండ్ చేశారు. కిడ్నీవ్యాధిని అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో డి.వి.కృష్ణ మాట్లాడుతూ కిడ్నీవ్యాధిని అరికట్టాలని ఆరేళ్లుగా సిపిఎం, (మిగతా 6లో)

ఎ.కొండూరు తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న డివి.కృష్ణ తదితరులు, అంతర్‌చిత్రంలో తహశీల్దారుకు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం



మహిళల హక్కుల కోసం పోరాడాలి: ఐద్వా

ప్రజాశక్తి-విజయవాడ : తెలంగాణా పోరాట యోధు రాలు, మహిళ ఉద్యమ నాయకులు మల్లు స్వరాజ్యంను స్ఫూర్తిగా తీసుకొని మహిళల హక్కులు, వారి సమస్యలపై పని చేయాలని ఐద్వా సీనియర్ నాయకులు కె స్వరూపరాణి అన్నారు. మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి ఆదివారం జరుగుతున్న నేపథ్యంలో స్థానిక ఎంబివికెలో ఐద్వా ఆధ్వర్యంలో శనివారం ఐద్వా జిల్లా అధ్యక్షులు కె సరోజ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా స్వరూపరాణి మాట్లాడుతూ...నేడు కేంద్రంలో ఉన్న మోదీ, బిజెపి మనువాద పాలనలో రోజు రోజుకు మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మల్లు స్వరాజ్యం చిన్న వయస్సులోనే భూస్వామ్య కుటుంబం నుంచి వచ్చినప్పటికీ 80 ఏళ్ల పాటు అవిశ్రాంతంగా ఉద్యమంలో పని చేశారని గుర్తు చేశారు. ప్రజాసమస్యల పట్ల లోతైన అవగాహన కల్గిన స్వరాజ్యం

వాటి పరిష్కారానికి తుది వరకు పోరాడే వారని అన్నారు. ఆమె ప్రసంగాలు ప్రజలను పెద్ద ఎత్తున ప్రభావితం చేసేవని అన్నారు. ఆరోగ్యం బాగా లేనప్పటికీ సంఘం బలోపేతానికి కృషి చేశారన్నారు. అనేక ఆటుపోట్లు ఎదుర్కొని చివరి వరకు ఉద్యమం కోసం పని చేసిన స్వరాజ్యం వర్ధంతి ఆదివారం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వాజిల్లా కార్యదర్శి కె శ్రీదేవి, ఇతర ఐద్వా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిపిఎం తిరువూరు మండల కమిటీ సభ్యులు వలరాజ మృతి

ప్రజాశక్తి -తిరువూరు : సిపిఎం తిరువూరు మండల కమిటీ సభ్యులు, రోలుపాడి శివారు సూరవ రం గ్రామ శాఖా కార్యదర్శి నీలపాల వలరాజ(54) గుండెపోటుతో శనివారం మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మతిదేహానికి సిపిఎం సీనియర్ నాయకులు సభ్యులు గుళ్లపల్లి వెంకటరత్నం చిన్న బాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేంద్ర ప్రసాద్ పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం ఇన్ ఛార్జ్ బి.ఆర్.తులసీరావు, సిపిఎం మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు, విస్సన్నపేట మండల కార్యదర్శి వి.నాగరాజు, నాయకులు మర్సకట్ల ప్రభాకరరావు, ఆకుల రవి, వెంకటరెడ్డి, బలగాని వెంకటేశ్వరావు, వెంకటేశ్వరరావు, రాచబంటి నరసింహా రావు, తాటకొండ వెంకటేశ్వర్లు, తోట శ్రీనివాసరావు తదితరులు మతదే హాన్ని సందర్శించి నివాళులు అర్పిం చారు. వలరాజు పేదల, రైతుల సమ స్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నా రని, ఆయన మతి పార్టీకి, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరనిలోటని నాయకులు పేర్కొన్నారు..

20న ధర్నా కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 20న తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమా లను జయప్రద చేయాలని మండల సీఐటీయూ కార్యదర్శి దారా. నాగేశ్వరరావు కోరారు. శనివారం మండల కేంద్రము లో ఈకార్యక్రమానికి సంబంధించిన కర పత్రాలను కార్మికులతో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజన పథకం కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, మెస్ చార్జీలు పెంచాలని, భీమా సౌకర్యం అందించాలని, పలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

కృష్ణానదిలో చేప పిల్లలు విడుదల

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్లోని గొల్లపూడి, సూరాయిపాలెం రీచ్ ల వద్ద శనివారం మొత్తం 8 లక్షల చేపపిల్లలను నదిలో వదిలారు. ఫిషరీస్ డి.డి ఏ.నాగరాజు, ఏ.డి సి.ఎస్ చక్రాణి, గొల్లపూడి ఏఎంసీ ఛైర్మన్ కె. సురేష్, పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు బి. వెంకట్రావు, మండల వైస్ ఎంపీపీ సురేష్, పైడూరుపాడు సొసైటీ చైర్మన్ రంగినేని సాంబశివరావు, మత్స్యకార సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం గ్రామంలో కృష్ణానది రీచ్ వద్ద నదిలో 2 లక్షల చేపపిల్లలను స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం విడుదల చేశారు. పధాన మంత్రి మత్స్యసంపద యోజన ఎన్టీఆర్ జిల్లా డైరెక్టర్ లంకె గోవిందరాజులు, కొండపల్లి మున్సిపాలిటీ సచివాలయ కన్వీనర్ల కో ఆర్డినేటర్ లంకె అంక మోహనరావు, సర్పంచ్ బొమ్ము వెంకట రమణ పాల్గొన్నారు.

ఉదయభానుకు సన్మానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవస్థానం గుడి చైర్మన్ గా మన బీసీ కులానికి పెద్దపీట వేస్తూ జంగాల శ్రీనివాస్ యాదవ్ వాసుని నియమించిన సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు సామినేని ఉదయభానుకి కతజ్ఞతలు తెలియ జేస్తూ విజయవాడలోని ఆయన నివాసంలో నియోజకవర్గ యాదవులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా సత్కరించారు. వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు అంగడాల పూర్ణచంద్రరావు, పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్కాపూడి గాంధీ, మాజీ జెడ్పిటిసి చల్లా దుర్గా వైకుంఠ రావు, సర్పంచ్ గుడారు పేరయ్య, జగ్గయ్యపేట పట్టణం యువజన విభాగం అధ్యక్షులు ఆవాలు భవాని ప్రసాద్ పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ' జయప్రదం కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ : ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కటారపు గోపాల్, సయ్యద్ ఖాసింలు పిలుపునిచ్చారు. శనివారం నందిగామ డివిఆర్ కాలనీ 18 వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం సిఐటియు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం, సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు రైతులు, ప్రజల సమస్యలను మరింత జఠిలం చేస్తోందన్నారు. నందిగామ పట్టణ పౌర్ల సంక్షేమ సంఘం కన్వీనర్ సయ్యద్ ఖాసిం, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు గోపి నాయక్, బిల్డింగ్ వర్కర్ నాయకులు షేక్ హుస్సేన్ ,గంగాధర్ ఉప్పుతోళ్ల శీను ,స్వామి, కుమారి, తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని బండిపాలెం, పోచంపల్లి, గౌరవరం, వేదాద్రి, జయంతిపురం, చిల్లకల్లు, ధర్మవరపాడు తండా గ్రామాలలో మరియు పనులు చేసే ప్రదేశాల్లో కూలీలకు శనివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5 చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ

నందిగామలో...

జగ్గయ్యపేటలో..

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కాకనబోయిన లింగారావు, షేక్ మీరా సాహెబ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోటా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'పది'లో విద్యార్థులు అధిక మార్కులు సాధించాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రానున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థిని విద్యార్థులు అధిక మార్కులు సాధిం చాలని కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ వంగల నారాయణరావు తెలిపారు. ఇటీవల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహించారు. ఈ మోడల్ పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల నందు శనివారం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలల వారిగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యారంగంలో వస్తున్న మార్పులను గమనించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నిర్వహించిన ప్రజ్ఞా వికాసం పరీక్షల్లో విజేతగా నిలిచిన విద్యార్థులు రానున్న రోజుల్లో చదువులో ముందుకు వెళ్లాలని కోరారు. ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు, సీపీఎం 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ విద్యార్థులు తమకు తామే పోటీగా భావించి ఒత్తిడి లేనటువంటి విద్యను చదవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలోగాంధీజీ మహిళా కళాశాల అధ్యాపకులు దుర్గా లక్ష్మి, హిమబిందు, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షుడు బాలు, ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కె. జాహిదా, కోటన్ రెసిడెన్సి కళాశాల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

గరంగరంగా నందిగామ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణ ప్రజలకు తాగునీరు అందించటంలో నగర పంచాయతీ పాలకవర్గం విఫలం అయిందని టిడిపి కౌన్సిలర్లు వాగ్వివాదంకు దిగారు. శనివారం ఉదయం నందిగామ నగర పంచాయతీ నందు కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ మండవ వరలక్ష్మీ అధ్యక్షతన జరిగింది. తెలుగుదేశం పార్టీ పట్టణ కౌన్సిలర్లు కామసాని సత్యవతి,ఏచూరు రత్నకుమారి మండవ కృష్ణకుమారి లు ప్రజా సమస్యలపై అధికారులను, పాలకవర్గ సభ్యులను నిలదీశారు. దీంతో వైసిపి, టిడిపి కౌన్సిలర్ల్ వాగ్వివాదం దిగారు. టిడిపి కౌన్సిలర్స్ మాట్లాడుతూ 14 వ వార్డు కౌన్సిల్ సభ్యులు కాసాని సత్యవతి మున్సిపల్ అధికారులు తీరుపై ధ్వజమెత్తారు. అభివృద్ధి పేరుతో పచ్చని చెట్లను కూల్చడంలో ఉన్న శ్రద్ధ తాగునీరు అందించడంలో ఎందుకు చూపించలేక పోయారని అధికారులను నిలదీశారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కౌన్సిలర్లు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ల వ్యాఖ్యలను ఖండించారు. నందిగామ నగర పంచాయతీని నవనందిగామగా తీర్చిదిద్దే క్రమంలో పట్టణంలోని ప్రధాన రోడ్లను విస్తరించి అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. నగర పంచాయతీ పరిధిలో రోడ్ల విస్తరణ పనులలో భాగంగా త్రవ్వకాలు చేపట్టడంతో వాటర్ పైపులైన్లు లీకేజీలు ఏర్పడటం వలన తాగునీటి సరఫరా లో ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. అయినప్పటికీ 20 వార్డులలో అవసరమైన ప్రతి చోటకి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారని వివరించారు. మున్సిపల్ కమిషనర్ జయరామ్ మాట్లాడుతూ ఈ నెల 31వరకు ఇంటి పన్ను, ఖాళీ స్థలాలు పన్నులపై వడ్డీ మినహాయింపు అని తెలిపారు. కో ఆప్షన్ సభ్యులు ఎంఫై దాసు, కౌన్సిలర్ షేక్ ఖాలిక్, వైస్ చైర్మన్ మాడుగుల నాగరత్నం,ఓర్సు లక్ష్మీ పాల్గొన్నారు.

స్టాండింగ్‌కమిటీ సమావేశం

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశంలో రెండు, మూడు అంశాలు మినహా మిగిలిన అంశాలన్నీ ఆమోదం పొందాయి. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన శనివారం స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. స్టాండింగ్ కమిటీ సభ్యులతో పాటు ఆయా విభాగాల ఉన్నతాధికారులతో నిర్వహించిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి, ఆమోదించారు. ఎక్కువగా ఎస్టేట్ విభాగంకు సంబంధించిన షాపుల అద్దెలు, వాటి లీజు కాలం పొడిగింపు తదితర అంశాలపై ప్రధానంగా చర్చకు వచ్చాయి. 63వ డివిజన్ రాజీవ్‌నగర్ వడ్డెరకాలనీ మల్టీపర్పస్ హాలును మూడు సంవత్సరాల లీజుకిచ్చే అంశం వాయిదా పడింది. షేక్ నదీమ్ అహ్మద్ బహిరంగ వేలంలో రూ. 4.30 లక్షల హెచ్చుమొత్తం పాడారు. జిఎస్‌టితో కలుపుకొని రూ.5.07 లక్షలకు మూడు సంవత్సరాల లీజుకిచ్చే అంశాన్ని వాయిదా వేశారు. సర్కిల్-2 ఏరియాలోని శ్రీకృష్ణదేవరాయ షాపింగ్ కాంప్లెక్స్‌లోని 14 షాపుల లీజు కాలం పొడిగించే అంశం వాయిదా పడింది. లీజు పొడిగించడంతో పాటు షాపు నెంబర్ ఎస్ఎఫ్ 18 కు బదులుగా షాపు నెంబర్ ఎస్ఎఫ్1గా సవరించడానికి, ప్రతిపాదించిన మూడు సంవత్సరాల కాలానికి లీజు పొడిగించే అంశం వాయిదాపడింది. వివంసికి చెందిన కాకరపర్తి భావన్నారాయణ షాపింగ్ కాంప్లెక్స్‌లో షాపు నెంబర్ 6ఎ, 9ఎ షాపులను మూడు సంవత్సరాలకు లీజుకిస్తూ సమావేశం ఆమోదించింది. ఈ సమావేశంలో స్థాయి సంఘం సభ్యులు యరడ్ల ఆంజనేయరెడ్డి, బాలసాని మణెమ్మ, కుక్కల అనిత, ఉమ్మడి రమాదేవి, వియ్యపు అమర్నాధ్, ఎసిఇ ఎం శ్యామల, ఎసిఎఫ్ కెవి సత్యవతి పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి మైలవరం : విశ్రాంత ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా శనివారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి నెల ఒకటవ తేదీన పెన్షన్లు, జీతాలు, చెల్లించాలని పిఆర్సి బకాయిలను వెంటనే ఇవ్వాలని,12వ పిఆర్సి కమిటీని ప్రకటిం చాలని, డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. విశ్రాంత ఉద్యోగుల మైలవరం సంఘం అధ్యక్షులుగా జెడ్.నాగిరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ఆర్. సుబ్బేశ్వర రావు,సెక్రటరీగా కష్టారావు, కోశాధికారిగా టి.వెంకటేశ్వరరావు లను ఎన్నుకున్నారు .ఈ కమిటీ మూడు సంవత్సరాల వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పి.పుల్లయ్య, లవ కుమార్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రజాశక్తి కంచికచర్ల : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలో ఉన్న విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం కార్యాలయం వద్ద కంచికచర్ల విశ్రాంత ఉద్యోగులు ధర్నా చేశారు. యూనియన్ అధ్యక్షుడు సాని రామ్మోహన్ రావు కార్యదర్శి ముండ్లపాటి పోతరాజు, ట్రెజరర్ చలసాని నాగేశ్వరరావు, పెద్దినీడి కోటేశ్వరరావు, సిహెచ్ స్వర్ణలత, బి వి సర్వేశ్వర రావు, షేక్ జానిమియా, బి క్రిష్ణమూర్తి, బి మల్లిఖార్జున రావు పాల్గొన్నారు.

టిడిపి సంబరాలు

ప్రజాశక్తి-తిరువూరు : వైసీపీ భూస్థాపితానికి శ్రీకారం పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని టిడిపి అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ అ న్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ విజయ దుందుభిపై హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ తిరువూరు పట్టణ కమిటీ కార్యాలయంలో అపార్టీ కౌన్సి లర్లు, నాయకులు, కార్యకర్తలు శనివా రం ఏర్పాటు చేసిన కేక్ ను స్వామిదా స్ కట్టింగ్ చేసి అందరికి మిఠాయిలు పంచారు. జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ నల్లగట్ల సుధారాణి, పట్టణ అధ్యక్షుడు బొమ్మసాని ఉమా మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య, కౌన్సిలర్లు అబ్దుల్ హుస్సే న్ నాన్నా సురేంద్ర, నాయకులు సింధు శ్రీను పాల్గొన్నారు. ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల లో శనివారం రాత్రి టిడిపి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయం వద్ద బాణాసంచా పేల్చుతూ మిఠాయిలు పంచారు.మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, నాయకులు గుత్తా రత్నం, ఓంకార్, గుర్రం రామకృష్ణ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Bulla Suneetha (old name), D/o. Bulla Ramu, R/o. D.No.: 9-82, Indiranagar-2, Yanamalakuduru, Krishna Dist.,- 520007, AP. After marriage, I have changed my name **to SYED AYESHA SIDDIQUA (new name),** W/o. Syed Kareem. Hereafter my name is known and called as **SYED AYESHA SIDDIQUA only.**

CHANGE OF NAME

I, KANITI DURGA PRASAD (Old Name) Resident of BL-29, GF-3, JNNURM Colony, Jakkampudi, Vijayawada Rural, NTR District, AP-520012. My Name has been changed to **KANITHI DURGA PRASAD** Hereafter my name is known as **KANITHI DURGA PRASAD.**

30న శ్రీరామనవమికి ప్రత్యేక బస్సు సర్వీసులు

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఈనెల 30న శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రాచలానికి ప్రత్యేక బస్ సర్వీసును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కె.హనుమంతరావు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ సాయంత్రం అవనిగడ్డ నుండి బస్సు బయలుదేరి భద్రాచలం వెళ్తుందన్నారు.

గన్నవరం : ఈనెల 30న శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రాచలానికి ప్రత్యేక బస్ సర్వీసును నడుపుతున్నట్లు గన్నవరం డిపో మేనేజర్ శివాజీ తెలిపారు. ఈనెల 29 నుంచి గన్నవరం భద్రాచలానికి బస్సు బయలు దేరుతుందని పేర్కొన్నారు. సీతారాముల కళ్యాణాన్ని వీక్షించటానికి వెళ్లే యాత్రికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

[redacted]

గ్రామ పంచాయతి కార్యాలయము, కపిలేశ్వరపురం

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. 8/2023 **తేది:03-03-2023**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, కపిలేశ్వరపురం గ్రామపంచాయతి నందు ఈ దిగువ తెలిపిన పనులకు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు కపిలేశ్వరపురం గ్రామపంచాయతీ కార్యాలయం నందు 23-3-2023 ఉదయం 12 గం.ల నుండి 1 గంట వరకు సీల్డ్ టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 2 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. సదరు టెండర్ కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడును. ఇతర విషయాలు ఆఫీసు పనివేళలందు తెలుసుకొనవచ్చును. టెండరు ధరావత్తులు చెల్లించని వారి టెండర్లు స్వీకరించబడవు.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1. 2 3. 4.	ఎలక్ట్రీషియన్ - 1 ట్యాంక్ ఆపరేటర్లు - 4 ట్రాక్టర్ డ్రైవర్ - 1 స్వీపర్లు - 6	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.500/-
	మొత్తము - 12		

నోట్: నెలవారీ జీతములు గ్రామపంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి చెల్లించబడును.

(సం) ఎం.ఎస్.విద్యాధర్
పంచాయతి కార్యదర్శి
గ్రామ పంచాయతి, కపిలేశ్వరపురం

గ్రామ పంచాయతీ కార్యాలయం-డోకిపర్రు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం:9/2023 **తేదీ: 15.03.2023**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, డోకిపర్రు గ్రామపంచాయతీ పరిధిలో ది.01-04-2023 నుండి 31-3-2024 వరకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై పనులు చేయుటకు సీల్డు టెండర్లు ది. 24-3-2023వ తేదీ ఉదయం 11.00 గం.ల నుండి మధ్యాహ్నం 1.00 గం.ల వరకు టెండరు డిపాజిట్ దాఖలు చేసి ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు దాఖలు చేయవలెను. సదరు టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 3-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరము	పనిచేయు కాలము	టెండరు డిపాజిట్	రిమార్కులు
1.	పారిశుధ్య పనులు చేయుటకు 5 గురు ఆడవారు, 5 మగవారిని సప్లయ్ చేయుటకు	1-4-2023 నుండి 31-3-2024 వరకు	రూ.5,000/-	60 సం॥ల వయసు లోపు వారుమాత్రమే
2.	నీటి సరఫరా నిర్వహణకు - ముగ్గురు	1-4-2023 నుండి 31-3-2024 వరకు	రూ.5,000/-	60 సం॥ల వయసు లోపు వారుమాత్రమే
3.	ఎలక్ట్రీషియన్ పనులు-ఒకరు	1-4-2023 నుండి 31-3-2024 వరకు	రూ.5,000/-	60 సం॥ల వయసు లోపు వారుమాత్రమే
4.	ట్రాక్టర్ డ్రైవర్-ఒకరు	1-4-2023 నుండి 31-3-2024 వరకు	రూ.5,000/-	లైసెన్సు పొంది 2సం॥ పూర్తయిన వారికి మాత్రమే

నోట్ : గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ప్రభుత్వం వారు నిర్దేశించిన ఎన్.ఎం.ఆర్. రేట్లకు తగ్గకుండా టెండరు దాఖలు చేయవలెను. అట్లు దాఖలు చేయని టెండర్లు తిరస్కరించబడును. గ్రామపంచాయతీ వారి ఆమోదం పొందిన పిదప శ్రీ కృష్ణాజిల్లా కలెక్టరు (పంచాయతీ విభాగం) మచిలీపట్నం వారి ఉత్తర్వులు వచ్చిన పిదప ప్రతినెలా 5వ తేదీలోపు కాంట్రాక్టు సిబ్బందికి జీతములు (టెండరుదారునికి) సి.ఎఫ్.ఎం.ఎస్. ద్వారా చెల్లించబడును. టెండర్లు వాయిదా వేయుట, రద్దుపరచుటకు పంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు. మిగిలిన విషయములు, షరతులు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవలెను.

సం॥ ఎస్.రమేష్,
పంచాయతీ కార్యదర్శి
డోకిపర్రు గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయతీ కార్యాలయం- యలమర్రు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: /2023 **తేదీ: 18.03.2023**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, యలమర్రు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు ది. 01-4-2023 నుండి ది. 31-3-2024 వరకు పనిచేయుటకు ది. 24-3-2023 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 2.30 గం.ల నుండి 4.00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4.00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	పనిచేయు కాలము	ధరావత్తు లేదా	విద్యార్హత
1.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా పథకము పైపులైన్ ఫిట్టర్ పనులకు -1 (ఒక వ్యక్తిసేవలు)	1-4-2023 నుండి 31-3-2024 వరకు	రూ.3,000/-	ఐ.టి.ఐ. ఫిట్టర్
2.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై ట్యాంక్ వాచర్ నిర్వహణ పనులకు-2 (ఇద్దరు వ్యక్తుల సేవలు)	- దు -	- దు -	లేదు
3.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై కంద్రిక నందు గల రక్షిత మంచినీటి సరఫరా పథకమునకు ట్యాంకు నిర్వహణ పనులకు -1 (ఒక వ్యక్తి సేవలు)	- దు -	- దు -	లేదు
4.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై పారిశుధ్య నిర్వహణ పనులకు-7 (ఏడుగురు వ్యక్తుల సేవలు)	- దు-	ఒక్కొక్కరికి రూ.3000/-లు చొప్పున	లేదు
5.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై వీధి దీపముల ఎలక్ట్రీషియన్ పనులకు -1 (ఒకవ్యక్తి సేవలు)	- దు -	- దు -	ఐ.టి.ఐ. ఎలక్ట్రీషియన్

నోట్ : 1) గ్రామపంచాయతీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 2) పంచాయతీ నిధులు నిల్వలు బట్టి సొమ్ము చెల్లించబడును. 3) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. 4) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 5) సింగిల్ టెండర్లు ఆమోదించబడవు.

సం॥ కొల్లూరి అనుష
సర్పంచ్
గ్రామపంచాయతీ, యలమర్రు

సం॥ చాగంటిపాటి ఆంజనేయులు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, యలమర్రు

మహారాజశ్రీ గన్నవరం సీనియర్ సివిల్‌జడ్జి కోర్టులో

O.S. No. 356/2019

Between:
Kyle Kantha Rao .... Plaintiff
and
Smt. Kyle Hamsaveni and others .... Defendants

To,
1) Kyle Venkateswara Rao, S/o Late Adam Veduru pavuluru, Mustabad, Gannavaram Mandal, Krishna District.

2) Kyle Venkateswara Rao, S/o Late Adam C/o Velisala Gopala Rao, Harijanawada, Penumaka, Tadepalli Mandal, Guntur District. ... 4వ ప్రతివాది

పై నెంబరు దావా వాది ప్రతివాదులపై వెదురు పావులూరు గ్రామం Rs.No.418/10లో Ac. 0-30 సెంట్లు భూమిని పార్టీషన్ చేయమని దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు ఎట్టి అభ్యంతరములు వున్న యెడల తెలుపుకునే నిమిత్తం ది.21-03-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేక న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

విజయవాడ
ది.16-3-2023

ఇట్లు
దాసు త్రివిక్రమవ్యాస్
వాది తరఫు న్యాయవాది,
గాంధీనగర్, విజయవాడ-3.
సెల్ : 98482 07621

ప్రకటన

మహారాజశ్రీ మచిలీపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో (కృష్ణాజిల్లా)

E.P.No. 29/2022 in O.S.No.30/2017

Between:-
1.నరహరిశెట్టి హరిప్రియ(Died)
2.నరహరిశెట్టి లక్ష్మీ నరసింహారావు ...DHR
And
తాడిబోయిన విజయలక్ష్మి
W/o బాల సుబ్రహ్మణ్యేశ్వరరావు R/o.D.No.4/364, రాజుపేట, మచిలీపట్నం ...JDR

పై నంబరు లోని E.P లో JDR గారికి పై నెంబరు EP నోటీసు అమలు నిమిత్తం ది.10-04-2023 వ తేదీకి వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదా రోజున పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10-30ని॥లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షంగా తదుపరి గ్రంధములు జరిపించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:10-04-2023

ఇట్లు
మాదివాడ శ్రీనివాస పెరుమాళ్ళు

మచిలీపట్నం **DHR తరపు న్యాయవాది**
ది.17.3.2023 **సెల్.నెం.9908636369**

పాస్‌పోర్ట్ పోయినది

పుచ్చ గౌతమ్ ,తండ్రి పి శివకుమార్, అను నేను కృష్ణాజిల్లా మచిలీపట్నం సర్కార్ తోటలోని డోర్ నెంబర్ 19/ 494 లో నివసిస్తున్నాను. గడువు ముగిసిన పాస్‌పోర్టును రెన్యువల్ చేయించడానికి ఈనెల అనగా మార్చి 17 తేదీన సర్కార్ తోటలోని మా ఇంటి నుండి ద్విచక్ర వాహనం పై చిలకలపూడి వెళుతుండగా మార్గమధ్యంలో **G 0780178**, నంబర్ గల పాస్ పోర్ట్ పడిపోయినది. కావున దొరికిన వారు ఈ అడ్రస్ కు అందించగలరు .

చిరునామా :
పుచ్చ గౌతమ్,
డోర్ నెంబర్ 19/494, సర్కార్ తోట,
మచిలీపట్నం, కృష్ణాజిల్లా,
సెల్ నెంబర్ : 970 19 16 488.

టిడిపి గెలుపుపై సంబరాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు గెలుపొందటంతో ఆ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం విజయోత్సవ కార్యక్రమాలు జరిగాయి. **కలెక్టరేట్(కష్ణా) :** రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పతనం మొదలైందని రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

స్పష్టం చేశాయని మచిలీపట్నం మాజీ పార్లమెంటు సభ్యులు, కష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకల నారాయణరావు శనివారం పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజేతలకు ఆయనతో పాటు కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య) అభినందనలు తెలిపారు .పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను విజయ కేతనంతో ఎగురావేసిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజవర్గ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఉత్తరాంధ్ర పట్టభద్ర నియోజకవర్గం ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజవర్గ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాలరెడ్డి అభిందనలు తెలిపారు. **కోడూరు :** కోడూరు ప్రధాన సెంటర్లో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, కాగిత రామారావు, బొలిశెట్టి విఠల్‌రావు, జరుగు వెంకటేశ్వరరావు, బడే గాంధీ, అప్పికట్ల రవీంద్ర, బడే పిచ్చయ్య, బొడ్డు వెంకన్న, ఉప్పాల పోతురాజు, ప్రసాద్, దావు చిన్నబాబు, మేకా రమేష్ పెద్ద ఎత్తున టిడిపి అభిమానులు పాల్గొన్నారు. **కలెక్టరేట్ (కష్ణా) :** మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర సంతోషం వ్యక్తంచేశారు. **అవనిగడ్డ :** టిడిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, కార్యదర్శి కర్ర సుధాకర్, బండే రాఘవ, బచ్చు రఘునాథ్, మండలి ఉదయభాస్కర్, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, యలవర్తి చిన్న, లైలా, మెగావత్ గోపి, చెన్ను గాంధీ, కోట సాయి, బర్మా శ్రీనివాసరావు, గంటసాల రాజమోహనరావు, అశ్వరావు పాలెం సర్పంచ్ పి.లంకమ్మ ప్రసాద్, పార్టీ కన్వీనర్ దాసినేని శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు.

21న శ్రీనిర్మలాదేవి శత జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

సామాజిక రుగ్మతలకు దివ్యౌషధంగా సహజయోగ మార్గాన్ని ప్రపంచానికి అందించిన మహనీయురాలు శ్రీ మాతాజీ నిర్మలాదేవి అని ఆంధ్రప్రదేశ్ సహజయోగ ట్రస్ట్ సభ్యులు అడపా రామ్మోహనరావు, ఎపి ఆంధ్రప్రదేశ్ సహజయోగ ట్రస్ట్ సలహాదారు మద్దాల సాంబశివరావు చెప్పారు. విజయవాడ గాంధీనగర్‌లోని ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. విశ్వమానవ కళ్యాణం కోసం 1970, మే 5న సహజయోగాన్ని స్థాపించారన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా 140 దేశాల్లోని ప్రజలు సహజయోగ ధ్యానం ద్వారా అంతర్గత శాంతి, ఆనందం పొందుతున్నారని వివరించారు. సహజయోగ ట్రస్ట్ రాష్ట్ర ప్రచార సమన్వయ కర్త ఎస్.శంకర్, సహజయోగ ధ్యాన కేంద్రం గుంటూరు జిల్లా మహిళా విభాగం కోఆర్డినేటర్ సుగ్గుల సుధారాణి, సహజ యోగ ధ్యాన కేంద్రం విజయవాడ సిటీ కోఆర్డినేటర్ పురుషోత్తపట్నం విజయలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 19, 20,21 తేదీల్లో విజయవాడ నగరంలోని కృష్ణలంక (పచ్చమేడబజారు)లో ఉచిత ధ్యాన తరగతులు నిర్వహించనున్నామన్నారు. 22న విజయవాడ నగరంలో శ్రీ మాతాజీ నిర్మలాదేవి 100వ జన్మదిన వేడుకలు (శతజయంతి ఉత్సవాలు) వైభవపేతంగా నిర్వహించబోతున్నామని చెప్పారు. ఈ సమావేశంలో సుగ్గుల శ్రీనివాసరావు, మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సాంబశివరావు, రామ్మోహనరావు

జాతీయ ఫెన్సింగ్ క్రీడల్లోనూ రాణించాలి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-గన్నవరం

జాతీయస్థాయి ఫెన్సింగ్ క్రీడల్లో రాణించి రాష్ట్రానికి పేరు తేవాలని ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ఆకాంక్షించారు.గన్నవరం పట్టణానికి చెందిన దనియాల నాగరాజు కుమార్తె నాగ ప్రత్యూష ఇటీవల నిర్వహించిన ఫెన్సింగ్ క్రీడా పోటీలలో పాల్గొని మహారాష్ట్రలోని పూణేలో ఈనెల 25 వ తేదీ నుండి జరగనున్న 4వ జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికైంది. ఆ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనపరచు నిమిత్తం అత్యాధునిక విద్యుత్ ఆయుధం కొనుగోలు చేయాల్సివుంది. బాలిక తండ్రి నాగరాజు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీని సంప్రదించి విద్యుత్ ఆయుధం కొనుగోలుకు ఆర్థిక సహాయం కోరారు. రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని తన సొంత నిధుల నుండి మంజూరు చేశారు. జాతీయ క్రీడలలో ప్రత్యూష అత్యుత్తమ ప్రతిభ కనపరచి గన్నవరం పట్టణానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎమ్మెల్యే వంశీ ఆకాంక్షించారు. నగదును నియోజకవర్గ వై.ఎస్.ఆర్.సి.పి కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎం.పీ.పీ అనగాని రవి, జెడ్.పి.టి.సి అన్నవరపు ఎలిజబెత్ రాణి, పడమట సురేష్, కైలే శివకుమార్, మేచినేని బాబు, చిమటా శ్రీనివాసరావు, జలసూత్రం రామ్మోహన్, వింతా శంకరరెడ్డి పాల్గొన్నారు.

దళితుల సంక్షేమానికి నిధులు కేటాయించాలి

- కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి

ప్రజాశక్తి-నందిగామ : దళితుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్ లో 26 వేల కోట్లు కేటాయించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. నందిగామ సుందరయ్య భవన్ లో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జనభా ప్రాతిపదికన నిధులు కేటాయించకుండా, 20 వేల కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బడ్జెట్ వివరణ ఉంది తప్ప అంకెలేవన్నారు. దళితులకు కేటాయించాల్సిన సంక్షేమ పథకాలు నవరత్నాల ఖర్చు చూపించటం విడ్డూరంగా ఉందన్నారు. ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ నిధులు పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళిత వాడలలో మౌళిక సదుపాయాలు,భూమి కొనుగోలు కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులపై దాడులు జరుగుతున్నాయని ,నిందితులను కాపాడుతూ దళితుల చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. పలు రకాల సమస్యలపై మార్చి 23న విజయవాడ ధర్నా చౌక్ వద్ద నిరసనను దళితులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

ప్రజాశక్తి కంచికచర్ల : గ్రామ పంచాయతీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయటంతో పాటు పనిభద్రత కల్పించాలని కెవిపియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కారాలని కోరుతూ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ ధర్నా లో పాల్గొన్న మాల్యాద్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రతిపక్ష నాయకుని హెూదాలో పాదయాత్ర చేస్తూ అధికారంలోకి వస్తే, పారిశుద్ధ్య కార్మికులకు, జీవో నెంబర్ 132 , 57 ప్రకారం కనీస వేతనాలు, గుర్తింపు కార్డులు, పీయఫ్, ఈయస్ఐ సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చాడన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళుయినా హామీలు అమలు చేయలేదన్నారు. తక్షణమే ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడిఓ కె బాల శంకరరావు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి బెజ్జం భూషణం, కెవిపియస్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్లలో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న మాల్యాద్రి

'థైరాయిడ్ గ్రంథి పనితీరులో హెచ్చుతగ్గులు'పై అవగాహన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : మెడ ముందు ఉండే థైరాయిడ్ గ్రంథి ముఖ్యమైన శరీర ధర్మాలన్నీ చక్కగా జరగడానికి ఎంతో అవసరమని ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ వి.బి. ప్రవీణ్ నాయుడు, ఎండోక్రైన్ సర్జన్ డాక్టర్ సతీష్ చైతన్య అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హెూమ్ నందు శనివారం ఉదయం ' థైరాయిడ్ గ్రంథి పనితీరులోని హెచ్చుతగ్గులు ' అనే అంశంపై ఆరోగ్య సదస్సు జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డాక్టర్ ప్రవీణ్ నాయుడు మాట్లాడుతూ థైరాయిడ్ గ్రంథి ముఖ్యందా థైరాక్సిన్ , ట్రై అయిడోథైరోనిన్ అనే ముఖ్యమైన హార్మన్లను అలాగే కాలిసిటోనిన్ అనే హార్మోన్‌ను ఉత్పత్తి చేస్తాయన్నారు. థైరాయిడ్ తయారుచేసే టి4, టి3 హార్మోన్లు మనం తీసుకున్న ఆహారం శక్తిగా మారడానికి, కణాలకు చేరడానికి, శారీరక ఉష్ణోగ్రత కలగడానికి, కణాలకి ప్రాణవాయువు అందడానికి, గుండె సక్రమంగా కొట్టుకోవడానికి, రక్తప్రసరణకి తోడ్పడతాయన్నారు. అంతేకాకుండా ఎముకల ఎదుగుదలకి , కాల్షియం సమపాళ్లలో ఉండటానికి, విటమిన్ల పనితీరు చక్కగా ఉండటానికి , శిశువు గర్భంలో ఉన్నపుడు జన్మించిన తరువాత మెదడు పనితీరు చక్కగా ఉండటానికి, శ్వాసకోశ విధులు సరిగా జరగడానికి ఎంతగానో అవసరం అన్నారు. థైరాయిడ్ అధికంగా పనిచేస్తున్నపుడు కలిగే దుష్ఫలితాలు గుండి డాక్టర్ సతీథష్ చైతన్య మాట్లాడుతూ బరువు బాగా కోల్పోవడం, గుండెదడ, చేతులు వణుకు, కండరాల బలహీనత, తరచూ విరోచనాలు అవడం, బహిస్టుల్లో అస్తవ్యస్థత,నిద్ర పట్టకపోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు.థైరాయిడ్ అధికంగా పనిచేస్తున్నపుడు మందులు వాడి చాలా వరకు కంట్రోల్ చేయవచ్చని తెలిపారు. ఈకార్యక్రమానికి డాక్టర్ మారు అధ్యక్షత వహించగా పలువురు స్థానికులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్ట్ కారిడార్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

సూచనలిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ క్షేత్ర స్థాయిలో అధికారులతో కలసి జాతీయ రహదారి వెంట చేపడుతున్న గన్నవరం ఎయిర్ పోర్ట్ కారిడార్ పనుల నాణ్యత విషయంలో ఏవిధమైన రాజీ లేకుండా పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కారిడార్ నిర్మాణ పనులను విఎంసి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి నగర కమిషనర్ శనివారం పరిశీలించి, జరుగుతున్న పనుల తీరును అధికారుల వద్ద నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...కారిడార్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని లేనట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం రామవరప్పాడు రింగు, ప్రసాదంపాడు వద్ద జరుగుతున్న కారిడార్ పనులలో నూతన మోడల్ ఫ్లోరింగ్ టైల్స్ లను పరిశీలించి, ఇప్పటివరకు వేసిన టైల్స్ లను శుభ్రంగా కడిగి ఆకర్షిణీయంగా కనిపించే విధంగా చేయాలనీ అధికారులను ఆదేశించారు.ఎస్.ఇ రామ మోహన్ రావు, అసిస్టెంట్ ఇంజనీర్లు పుల్లారావు, పురుషోత్తం, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడుతున్న వాలంటీర్లను తొలంగించాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : మూలపాడు గ్రామంలో అక్రమాలకు పాల్పడుతున్న వాలంటీర్లను సత్వరమే తొలగించాలని కోరుతూ శనివారం ఇబ్రహీంపట్నం మండల అభివద్ధి అధికారికి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామినేని రాజశేఖర్ (రాజా) మూరకొండ నాగేశ్వరరావు, గంజి ఏసుబాబు, జె టి పి టి మహాలక్ష్మి, కంటు రాజేష్, అవిటి రాజ తదితరులు పాల్గొనడం జరిగింది.

పివి ఆంజనేయులుకు మాతృ వియోగం

ప్రజాశక్తి మైలవరం : సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, రైతు సంఘం నాయకులు పగడాల వీరాంజనేయులకు మాతృ వియోగం కలిగింది. ఆంజనేయులు మాతృ మూర్తి సిరిదేవి (99) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, స్వగ్రామమైన గంపల గూడెం మండలం, కను మూరు గ్రామంలో శనివారం తుది శ్వాస విడిచారు. ఈమెకు 5 కుమార్తెలు, 2 కుమా రులు కలరు. ఈమె మృతి పట్ల పలువురు సిపిఎం పార్టీ నాయకులు, రైతు సంఘం నాయకులు, సానుభూతిని వ్యక్తం చేశారు.

త్రిపురలో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ దాడులపై నిరసన

ప్రజాశక్తి-వన్‌టౌన్ : త్రిపుర రాష్ట్రంలో కార్మిక ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలపై బిజెపి, ఆర్ఎస్ఎస్ దౌర్జన్య కాండను దాడులను ఖండించి, ప్రజాస్వామ్యాన్ని బతికించాలని సిఐటియు పశ్చిమ సిటీ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రావు, ఇ.వి. నారాయణ కోరారు. శనివారం వన్‌టౌన్ చౌక్ సెంటర్లో సిఐటియు పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. మోడీ, బిజెపి ప్రభుత్వం దేశాన్ని ఆదాని అంబానీ కార్పొరేట్ దోపిడీదారులకు లూటీ చేస్తూ, దోచుపెడుతుందని అన్నారు. వీటిని వ్యతిరేకిస్తున్న కార్మిక సంఘాలను కమ్యూనిస్టులను దేశంలో నాశనం చేసేదానికి త్రిపుర రాష్ట్రంలో పెద్ద ఎత్తున దాడులు, దౌర్జన్యాలు చేస్తూ కార్మిక నాయకులను హత మారుస్తున్నారని ముఠా వర్కర్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి ఎం సీతారాములు మండిపడ్డారు. ఈ మారణ కాండని ప్రజాస్వామ్యాన్ని కాపాడే పౌరులు అందరూ ఖండించాలని విజ్ఞప్తి చేశారు. దేశ రక్షణ కోసం కార్మిక, రైతుల ప్రజాస్వామ్య హక్కుల కోసం ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ఏప్రిల్ 5వ తేదీ చలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్మికులు కదలి రావాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ముఠా వర్కర్ ప్రధాన కార్యదర్శి ఎం సీతారాములు, పశ్చిమ నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జి వెంకట్రావు, ఇవీ నారాయణ 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, సిహెచ్ దాసు, కార్మికులు పాల్గొన్నారు.

బడ్జెట్ భారాలు...

వీక్షణం

నగరాభివృద్ది దిశగా ఉండాల్సిన బడ్జెట్ (2023-24) భారాల మోపే బడ్జెట్‌గా రూపుదిద్దుకుంది. మరీ ముఖ్యంగా పేదల బస్తీల (మురికివాడలు) అభివృద్దిని విస్మరించిన విజయవాడ నగరపాలక సంస్థ బడ్జెట్ (2023-24), కొండ ప్రాంతాల అభివృద్ధికి కూడా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు తూతూ మంత్రంగా జరిగాయి. అత్యంత ప్రధాన్యత రంగాలకు కేటాయింపులు జీరో చూపించారు. సమగ్రమైన చర్చ జరగని కారణంగా బడ్జెట్ స్వరూపమే మారిపోయింది. పన్నుల మోత మోగించారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన గ్రాంట్లను ఈ బడ్జెట్‌లో విస్మరించారు. విఎంసికి మంజూరు అయిన స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు సంబందించిన రూ.289 కోట్లు ఈ బడ్జెట్‌లో పొందుపరచకపోవడం పట్ల బడ్జెట్ కౌన్సిల్ సమావేశంలో పెద్ద దుమారం రేగింది. అలాగే నీటి మీటర్లు బిగించి, తద్వారా నీటి వ్యాపారం చేయడం ద్వారా రాబడిని రాబట్టుకోవచ్చుననే దిశగా అధికార వైసిపి వైఖరిని సిపిఎం, టిడిపి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తాయి. నీటి మీటర్లు పెట్టినట్లు నిరూపించకపోతే కార్పొరేటర్‌గా రాజీనామా చేస్తావా అని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబును సవాల్ విసరడం, తాను నిరూపిస్తే ఎమ్మెల్యే మల్లాది విష్ణు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి రాజీనామా చేస్తారా అంటూ అదే స్థాయిలో తిరిగి సత్యబాబుతో పాటు ఆపార్టీ నేతలు బాబూరావు, దోనేపూడి కాశీనాథ్ విసిరిన సవాల్‌కు నేటికీ ఎమ్మెల్యే ముందుకు రాకపోవడం గమనార్హం. ఎక్కడా ఏర్పాటు చేయడం లేదని, ఆయా పద్దుల కింద పొందుపరిచిన కేటాయింపులను కనీసంగా కూడా అధికారపక్షం తరిచి చూసిన పరిస్థితి లేదు. విపక్షాల (టిడిపి, సిపిఎం) సవరణలను, వారి అభిప్రాయాలను కనీసంగా కూడా పరిగణలోకి తీసుకోకుండానే ఈ నెల 9న జరిగిన కౌన్సిల్ సమావేశంలో బడ్జెను అధికార వైసిపి ఆమోదించేసుకుంది. 1373.25 కోట్ల రూపాయల ఆదాయం, 1419.89 కోట్ల రూపాయల ఖర్చుల రూపంలో చూపించారు. రెవెన్యూ ఆదాయాలు 859.11 కోట్ల రూపాయలు, క్యాపిటల్ ఆదాయాలు 444.43 కోట్ల రూపాయలు, అలాగే రెవెన్యూ ఖర్చుల రూపంలో 697.76 కోట్ల రూపాయలు, క్యాపిటల్ ఖర్చుల కింద 634.30 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో అధికారవైసిపి చూపించింది . అంచనాలు బారెడు...ఆచరణ జిట్టెడు అన్న చందంగా బడ్జెట్ రూపకల్పన కానీ, గత అనుభవాలు కానీ తేటతెల్లం చేస్తున్నాయి. ఆయా పద్దుల కింద అంకెలు చూపించడం తప్పా..ప్రస్తుత నడుస్తున్న రివైజ్డ్ బడ్జెట్ నిరూపిస్తుంది. నగరంలోని ఆయా డివిజన్ల పరిధిలో ప్రజల నుంచి ఎదురవుతున్న అవసరాలు, తక్షణం చేయాల్సిన అభివృద్ది పనులు, అలాగే దీర్ఘకాలికంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, నిధులు లేక నిలిచిపోయిన భారీ ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి పనులు, కొండ ప్రాంతాల్లో కానీ, మురికివాడల్లో , ఇతర పలు ప్రాంతల్లో పనులు చేయడానికి ముందుకు రాని కాంట్రాక్టర్లు తదితర అంశాలపై అధికార వైసిపి సభ్యులు ముందస్తుగా సమగ్రంగా చర్చించి, ఆ తరువాత విభాగాల వారీగా అధికారులతో చర్చించి, నగరాభివృద్దేయంగా ఉండే రీతిలో ఆయా పద్దుల కింద కేటాయింపులు జరిగినట్లు ఈ బడ్జెట్‌లో మచ్చుకైనా కనిపించడం లేదని విపక్షాలే కాకుండా అధికార వైసిపి సభ్యులు సైతం ఒప్పుకోక తప్పడం లేదు. అంతేగాక కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విఎంసికి రావాల్సిన గ్రాంట్లు ఎంత మేరకు ఆగిపోయాయి, పాత, కొత్త గ్రాంట్లు రాబట్టేందుకు కార్యాచరణ ప్రణాళిక ఏమిటి, అలాగే విఎంసి పరిధిలో దీర్ఘకాలంగా భారీ మొత్తంలో పన్నుల తాలూకా ఇవ్వాల్సిన బడాబాబులు ఎవరు, వాటిని ఏ విధంగా రాబట్టాలి, వృధా ఖర్చు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు వీటన్నింటిపై ఏ కోశానా అధికార వైసిపి చర్చించడం కానీ, ఆలోచించడం కానీ చేయలేదని బడ్జెట్ తీరు తెన్నులు విధితం చేస్తుంది. ప్రతి ఏటా చేస్తున్నట్లుగానే షారా మామూలుగా ప్రస్తుతం నడుస్తున్న బడ్జెట్‌లోని ఆయా పద్దుల కింద ఉన్న అంకెలను మార్చివేసి, 10 శాతం రివైజ్డ్ చేసి చూపించారే తప్పా...ఎటువంటి హేతుపద్దతి, వాస్తవ అంచనాలు ఈ బడ్జెట్‌లో మచ్చుకైనా కనిపించడం లేదని బడ్జెట్ సమావేశం సందర్భంగా విపక్షాలు మండిపడ్డాయి. యథార్ధమైన, నిజమైన, అవసరమైన ఆదాయ- వ్యయాలతో బడ్జెట్ రూపొందలేదని చెప్పక తప్పదు. ఎస్సీ, ఎస్టి పేదల బస్తీలలో బిఎస్‌విపి లో కవర్ కానీ అభివృద్ధి పనులకు ఈ బడ్జెట్‌లో జీరో చూపించడం గమనార్హం. అలాగే రిటైనింగ్ వాల్స్ దగ్గర నుంచి మెట్లు, లైటింగ్, మంచినీటి సరఫరా, శానిటేషన్ తదితర ఎంతో ప్రాధాన్యత కల్గి చేయాల్సిన 16 డివిజన్ల పరిధిలో వేలాది మంది నివాసముంటున్న కొండ ప్రాంతాల అభివృద్ధికి కేవలం ఈ బడ్జెట్‌లో కోటి రూపాయలు మాత్రమే కేటాయింపులు చూపించారు. అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్వహణ, వీధి బాలల సంక్షేమం, హాకర్ల జోన్ల ఏర్పాటు, మహిళా వికాస కేంద్రాల కోసం తదితర పద్దులకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం గమనార్హం.

విహెచ్‌ఎం రాజు

ఉచిత కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక లయన్స్ సేవా భవనంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఈ శిబిరంలో నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించిగా 13 మందికి ఆపరేషన్లు, 6గురికి కళ్ళజోళ్ళు అవసరం కాగా వారికి బొమ్మలూరులోని కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు నిర్వహించి కళ్ళజోళ్ళు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు చాపరాల బాలాజీ, సభ్యులు పాల్గొన్నారు.

అనుమతివ్వాలని వినతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

ఆఫ్ లైన్‌లో ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరుతూ శనివారం మండల టిడిపి నాయకులు తహశీల్దార్ ఎండి రహమాన్ మస్తానాను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. మండలంలోని రైతులు, కౌలు రైతులు గత రెండు నెలలు క్రితం ఆఫ్‌లైన్‌లో ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చి ఇప్పుడు ఆఫ్‌లైన్‌లో ధాన్యం అమ్మకాలు చేసిన రైతులు వివరాలు ఆన్ లైన్ చేయకపోవడం, ఇప్పుడు సైట్ ఓపెన్ అయ్యినా ఇప్పుడు అమ్మకాలు చేసే వారివి

వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

మాత్రమే ఆన్ లైన్ చేశారన్నారు. ఆఫ్‌లైన్‌లో ధాన్యం అమ్మకాలు చేసిన రైతులకు డబ్బులు జమకాకపోవటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని త్వరగా ఈ సమస్యని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొడాలి రామరాజు, భాస్కరరావు, చంద్రాల చిట్టిబాబు, రైతులు పాల్గొన్నారు.

ఉచితంగా కళ్ల జోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు(గన్నవరం)

బ్రైట్ లైట్ ఛారిటబుల్ సొసైటీ వారి సహకారంతో మోట్రు నాగేంద్రకుమార్ శనివారం అత్కూరు గ్రామ పంచాయతీ వద్ద ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 119 మంది కళ్ళజోళ్ళు ,49 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. 119 అర్హులైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీచేశారు. ఎంపిడిఒ జి.ఎస్.వి శేషగిరిరావు మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి జి.సత్య సాయిబాబు, ఛారిటబుల్ సొసైటీ, నాగేంద్ర కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.

కళ్లజోళ్లు అందజేస్తున్న ఎంపిడిఒ

ఉద్యోగి జీతం ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదు : సురేష్‌బాబు

ప్రజాశక్తి-చల్లపల్లి

తమకు ఇష్టమొచ్చినప్పుడు, ఎప్పుడో అప్పుడు ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామనటానికి అది ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదనే విషయాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ గ్రహించాలని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు

దేవరపల్లి సురేష్ బాబు హితవుపలికారు. చల్లపల్లిలోని అసోసియేషన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు ఉద్యోగుల పట్ల చేస్తున్న బాధ్యతా రాహిత్య వ్యాఖ్యలు సమాజంలో ఉద్యోగులను చులకన చేసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలతో ప్రభుత్వం పట్ల ఉద్యోగుల్లో అపనమ్మకం, వ్యతిరేక భావం ఏర్పడుతుందన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం ప్రస్తుత ప్రభుత్వం మాత్రమే కొత్తగా కనిపెట్టలేదనే విషయాన్ని మంత్రులు గ్రహించాలన్నారు. ఉద్యోగులకు జీతాలు, విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్లు చెల్లించాల్సి రావటం వల్లే పేదలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో ఇవ్వలేకపోతున్నామని ముఖ్య నాయకులు చేసే వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. ఇలాంటి వ్యాఖ్యల వల్ల ప్రజలకూ, ఉద్యోగులకు మధ్య వివాదం పెంచే విధంగా ఉన్నాయని విమర్శించారు. ఈనెలాఖరులోగా ఉద్యోగులకు రూ.3000 కోట్లు బకాయిలు చెల్లిస్తున్నామంటూ ప్రభుత్వం పేర్కొనడం సరికాదన్నారు. ఉద్యోగులకు న్యాయంగా ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు రూ.15 వేల కోట్లు పైగా ఉన్నాయని గుర్తు చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ జిల్లా నేత కలతోటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న కిట్టు

ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధ్యం : కిట్టు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

నిర్మాణ రంగ కార్మికులందరూ ఐక్యంగా ఉండి ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వైసిపి యువ నాయకులు పేర్ని కృష్ణమూర్తి తెలిపారు. బృందావనపుర తాపీ పనివారు, కూలీల సంఘం నూతన భవన నిర్మాణానికి శనివారం ఆయన శంకుస్థాపనచేశారు. దాత ఇచ్చిన స్థలంలో సంఘ కార్యక్రమాలతో పాటు శుభకార్యాలు నిర్వహించు కునేందుకు భవనం ఉపయోగ పడుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సిలార్ దాదా, కార్పొరేటర్ పల్లి శేఖర్, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ బండి రామకృష్ణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావు, తిరుమలరావు, ఇంజనీర్లు ఆర్ మురళీధరరావు, కోస్తా మురళీకృష్ణ, గౌరవ అధ్యక్షులు పులి కొండ, అధ్యక్షులు జున్ను బాబూరావు, ప్రధాన కార్యదర్శి వడ్లాని వెంకట రమణారావు, ఉపాధ్యక్షులు దాసరి సూర్యనారాయణ, వేమూరి రాధాకృష్ణ,కార్యదర్శులు అందె శ్రీనివాసరావు, బాకి వీరబాబు, కోశాధికారి రాగం ధర్మరాజు, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

వెంటనే రైతుల బకాయిలు చెల్లించాలి : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా)

జిల్లాలో రైతులకు బకాయి ఉన్న ధాన్యం డబ్బులు వెంటనే చెల్లించాలని తెలుగు రైతు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. తెలుగు రైతు విభాగం ఆధ్వర్యంలో శనివారం స్థానిక టిడిపి నియోజక వర్గ కార్యాలయంలో 2022-23 రైతులకు బడ్జెట్ కేటాయింపుపై చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు రైతు నాయకులు మాట్లాడుతూ కాల వర్షంతో మినుము , వేరుశెనగ పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇప్పించాలని కోరారు. ఇన్ పుట్ సబ్సిడీపై రైతులకు కావాల్సిన యంత్ర పరికరాలు, టార్పాలిన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వేసవిలో పంట, మురుగు నీటి కాలువలు ఆధునీకరణ చేయాలని కోరారు. డెల్టా ఆధునీకరణ తక్షణమే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ రైతు సంఘ అధ్యక్షులు గోపు సత్యనారాయణ, మచిలీపట్నం మండల పార్టీ ప్రెసిడెంట్ కుంచె నాని, నియోజకవర్గ తెలుగు రైతు కమిటీ ప్రెసిడెంట్ చిల్లా సీతారామయ్య, మండల తెలుగు రైతు ప్రెసిడెంట్ రాజులపాటి సత్యనారాయణ, టౌన్ తెలుగు రైతు ప్రెసిడెంట్ ఆళ్ల మాధవ, చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాలరావు, టౌన్ క్లస్టర్ ఇంచార్జ పల్లపాటి సుబ్రహ్మణ్యం, రైతులు తుమాటి బసవయ్య, రైతు యానాదిరావు తదితరులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

పన్నులు సకాలంలో చెల్లించి మచిలీపట్నం కార్పొరేషన్ అభివృద్ధి పనులకు సహకరించాలని మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2020-21, 2021-22 లలో కోవిడ్-19 లాక్ డౌన్ నిర్వహించడంతో నగర వాసులు ఇంటి, ఖాళీ స్థలాల పన్నులు చెల్లించక బకాయిలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ 34 ప్రకారం ప్రజలు చెల్లించని ఇంటి, ఖాళీ స్థలాల పన్నులకు 2 శాతం ఒక నెలకు అపరాధ రుసుం చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు ప్రస్తుతం పన్నుల బకాయిలు, 2022-23 లోని ఆస్తి, ఇంటి, ఖాళీ స్థలాల పన్నులు ఒకేసారి ఈ నెల 31 వ తేదీ లోపు చెల్లిస్తే 2 శాతం అపరాధ రుసుం, చెల్లించాల్సిన వడ్డీ మొత్తం మాఫీ చేస్తామని చెప్పారు. నగర ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని సూచించారు.

పనులను ప్రారంభిస్తున్న బడు మధు దంపతులు

ప్రహరీగోడ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండల పరిధిలోని పిట్టల్లంక గ్రామంలోని పిట్టల్లంక శ్రీ నాంచారమ్మ అమ్మవారి ఆలయ ప్రహరీ నిర్మాణ పనులకు ప్రముఖ పారిశ్రామికవేత్త బడే మధు - నదియా దంపతులు శంకుస్థాపన చేసి శనివారం పనులు ప్రారంభించారు. దాదాపు రూ.5 లక్షల రూపాయల అంచనాలతో అమ్మవారి ఆలయ ప్రాంగణం చుట్టూ నిర్మించనున్న ప్రహరీ నిర్మాణానికి బడే మధు ఆర్థిక సహకారం అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, బడే పిచ్చియ్య దంపతులతో పాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మంచి ఉత్తీర్ణత సాధించాలి

డిఇఒ తాహేరా సుల్తానా

ప్రజాశక్తి-పమిడిముక్కల

త్వరలో జరగబోయే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థినీ విద్యార్థులు బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి తాహేరా సుల్తానా కోరారు. పమిడిముక్కల మండలం తాడంకి ఉన్నత పాఠశాలను శనివారం ఆమె సందర్శించారు. పాఠశాల పరిసరాలను సందర్శించారు. తరగతి గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా తాహేరా సుల్తానా మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయటానికి పెద్దఎత్తున నిధులను వ్యయం చేస్తోందన్నారు. మనబడి-నాడునేడు ద్వారా పాఠశాలల్లో సమూల మార్పులను సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తీసుకొస్తున్నారన్నారు. ఇంగ్లీషు మీడియం విద్య ద్వారా ప్రభుత్వ బడుల్లో కార్పొరేట్‌స్థాయిలో విద్య అందుతుందన్నారు. చదువుతోపాటుగా క్రీడల్లోనూ రాణించాలని విద్యార్థినీ విద్యార్థులను కోరారు. పమిడిముక్కల ఎంఇఒ శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలో విద్యాప్రమాణాలు పెరిగేందుకు కృషిచేస్తున్నామన్నారు. తాడంకి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదా కాంత, సిఆర్‌పి బిందు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ తాహేరా సుల్తానా

'శ్రీ చైతన్య' స్కూల్ బస్సులో మంటలు

విద్యార్థులెవరూ లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి - కోడూరు : మండలంలోని విశ్వనాధపల్లి గ్రామంలో రేపల్లెకు చెందిన శ్రీ చైతన్య పాఠశాల బస్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నికి ఆహుతైంది. ఆ సమయంలో బస్సులో విద్యార్థులెవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. శనివారం ఉదయం రోజూ మాదిరిగానే డ్రైవర్ బస్సు స్టార్ట్ చేసి పిల్లలను ఎక్కించుకునేందుకు వెనక్కి తిప్పుతున్న క్రమంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో డ్రైవర్ బస్సులోంచి కిందికి దూకి ప్రాణాలు దక్కించుకున్నాడు. ఇంకా ఆ బస్సులో విద్యార్థులెవరూ ఎక్కకపోవడంతో ప్రమాదం తప్పింది. హుటాహుటిన అవనిగడ్డకు చెందిన అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు. అయితే అప్పటికే బస్సు మొత్తం పూర్తిగా దగ్ధమైంది. స్కూల్ బస్సుల నిర్వహణలో ఆయా పాఠశాలల యాజమాన్యాలు వహిస్తున్న నిర్లక్ష్య ధోరణిపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మండిపడుతున్నారు.

నేడు మల్లు స్వరాజ్యం వర్ధంతి సభ

ప్రజాశక్తి - విజయవాడ : తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభ ఆదివారం ఉదయం 10 గంటలకు విజయవాడలోని బాలోత్సవ్ భవన్ 1వ అంతస్తులో జరుగుతుంది. ఈ సభకు అందరూ ఆహ్వానితులే.

మొదటి పేజీ తరువాయి

సిఎం సారూ...హామీలను మరిచారు....

నిర్మిస్తామని, నెమలి గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, మిర్చి కోల్డ్ స్టోరేజీ నిర్మి స్తామని హామీ ఇచ్చారు. అలాగే తిరువూరులో మహిళా పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేస్తామని, జాతీయ రహదారి రామన్నపాలెం నుండి చౌటపల్లి, టేకులపల్లి మీదుగా రోలుపడి – మధిర రోడ్డు వరకు రహదారిని ఆర్అండ్‌బి రహదారిగా అభివృద్ధి చేస్తామని, అధ్వానంగా ఉన్న కొమ్మిరెడ్డిపల్లి, అక్కపాలెం రహదారులను అభివద్ధి చేస్తామని, తిరువూరుకు కష్ణా జలాలను సరఫరా చేస్తామని, ఎ.కొండూరు మండలంలో తీవ్రంగా ఉన్న కిడ్నీ వ్యాధి బాధితులకు ఆదుకోవడంతోపాటు డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని, ప్రతి గిరిజన తండాకు కష్ణా జలాలను అందిస్తామని ముఖ్యమంత్రి జగన్ హామీ ఇచ్చారు. కానీ అధికారం చేపట్టి దాదాపు నాలుగేళ్లవుతున్నా హామీలు అమలుకాలేదు. కష్ణా జలాల సరఫరాకు తిరువూరులో పనులు ప్రారంభించారు (అసంపూర్తిగా పనులు నిలిపేశారు) తప్ప మిగిలిన హామీలన్నీ ఎక్కడ వేసినగొంగళి అక్కడే అన్నట్లుగా ఉండిపోయాయి. ఎ.కొండూరు మండలంలో కిడ్నీ వ్యాధి బారినపడి మరణించిన వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. గిరిజనుల ప్రాణాలు కాపాడాలని సిపిఎం, గిరిజన సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఆందోళన చేసినా ప్రభుత్వ యంత్రాంగంలో ఏవిధమైన కదిలిక లేదు. వినగడప–కట్టలేరు వాగుపై ఉన్న బ్రిడ్జి గత ప్రభుత్వం హయాంలోనే కూలిపోయింది. ఆప్రభుత్వంలో తిరిగి బ్రిడ్జి నిర్మాణం జరగలేదు. ప్రస్తుత ప్రభుత్వంలోనైనా నిర్మాణం జరుతుందని ఆశపడిన గంపలగూడెం మండల ప్రజలకు నిరాశే మిగిలింది. దీంతో వర్షాకాలంలో వచ్చే వరద లకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. గంపలగూడెం నుండి విజయవాడ వెళ్లే రహదారికి ఈవాగుపై బ్రిడ్జియే ప్రధానం. దీనిని నిర్మించాలని సిపిఎం నాయకులు, పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు కలిసి ముఖ్యమంత్రి జగన్‌కు వినతి పత్రం ఇచ్చినా నేటి వరకు కార్యరూపం దాల్చలేదు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి ఎంఎల్‌ఎ రక్షణనిధి చేస్తున్న ప్రయత్నాలు కూడా ఫలించటం లేదు.

కిడ్నీవ్యాధిని శాశ్వతంగా అరికట్టాలి

గిరిజన సంఘం, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించినా ప్రభుత్వాలు అరకొర చర్యలు తీసుకోవడం తప్ప వ్యాధిని పూర్తిగా అరికట్టేందుకు చర్యలు తీసుకోలేదన్నారు. దీంతో మండలంలోని అన్ని గ్రామాల్లో కిడ్నీ వ్యాధి చాపకింద నీరులా విస్తరిస్తోందన్నారు. ఈవ్యాధితో ఇప్పటివరకు 300 మంది చనిపోయారని, 2500 మంది వ్యాధి బారినపడ్డారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు కుళాయిల ద్వారా ఇంటింటికి శుద్ధి చేసిన కష్ణా జలాలను అందించాలని, మండలంలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కిడ్నీ వ్యాధి బాధితులకు ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీలు అమలుచేయాలని, క్రియాటిన్ 2.0 దాటిన బాధితులందరికి రూ.5 వేల పెన్షన్, రోగులకు అవసరమైన మందులను ఉచితంగా ఇవ్వాలని, ఇప్పటివరకు కిడ్నీ వ్యాధితో చనిపోయిన కుటుంబాలకు ఎకరం చొప్పున భూమి ఇవ్వాలని కోరారు. మృతుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని, వ్యాధిగ్రస్తులందరికీ పౌష్టికాహారం అందజేయాలని డి.వి.కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిరువూరులో ఆదివారం జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభలో నిర్దిష్టమైన హామీలతో ప్రకటన చేయాలని కోరారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, నాయకులు పానెం ఆనందరావు, రైతు సంఘ నాయకులు ఆళ్ల అమ్మిరెడ్డి, ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.కె.నాయక్, గిరిజన సంఘం నాయకులు మురళీకష్ణ, మహిళా సంఘం నాయకులు జమలమ్మ, కిడ్నీ వ్యాధి బాధితులు పాల్గొన్నారు.

నేడు తిరువూరులో సిఎం సభ

11లక్షల మంది విద్యార్థులకు దాదాపు రూ.700 కోట్లు విడుదల చేయనున్నారు. డైరెక్ట్ బెనిఫియరీ ట్రాన్స్‌ఫర్(డిబిటి) పద్ధతిలో బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇదివరకే ఖరారైన షెడ్యూల్ ప్రకారమైతే ముఖ్యమంత్రి తిరువూరు పర్యటన శనివారమే జరగాల్సింది. అయితే సిఎం కార్యక్రమాల మార్పు వల్ల ఆదివారానికి వాయిదా వేశారు. సిఎం ఢిల్లీ పర్యటన, అసెంబ్లీ సమావేశాలు, ఇతర కారణాల వల్ల ఆదివారానికి మార్చారు. ఆదివారం ఉదయం నుంచి 10.10 గంటలకు తాడేపల్లి నివాసం నుండి సిఎం బయలుదేరి 10.35 గంటలకు తిరువూరు చేరుకుంటారు. 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అక్కడ జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. తిరిగి మధ్యాహ్నం 1 గంటకు అక్కడ నుంచి బయలుదేరి 1.25 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

రైతన్నను ముంచాయి...

వీరులపాడు మండల వ్యవసాయ శాఖ అధికారి జోగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ 950 ఎకరాల్లో రైతులు మిర్చి, 1100 ఎకరాల్లో మొక్కజొన్న సాగుచేశారని, అకాల వర్షం కారణంగా ఈ రెండు పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. వీరులపాడు మండలంజుజూరుకు చెందిన మిర్చి రైతు షేక్ అనీఫ్ మాట్లాడుతూ ఈ ఏడాది పదెకరాలను కౌలుకు తీసుకుని మిర్చి సాగు చేశానని, దిగుబడి ఆశాజనకంగా ఉందని, అయితే పొలంలో ఆరబోసిన 10 క్వింటాళ్ల పంట అకాల వర్షం కారణంగా తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు. నష్టపోయిన మిర్చి, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని రైతు సంఘం పెనుగంచిప్రోలు నాయకులు దారా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ రూరల్ మండలంలో మామిడి రైతులకు తీరని నష్టం వాటిల్లింది. మరికొన్ని రోజులలో మామిడి కాయలను కోసి మార్కెట్‌కు తరలించేందుకు రైతులు సిద్ధమవుతుండగా, శనివారం తెల్లవారుజాము నుంచి ఒక్కసారిగా ఈదురు గాలులు వీచాయి. దీంతో మండలంలోని నున్న, పాతపాడు, పీ.నైనవరం, కొత్తూరు తాడేపల్లి తదితర గ్రామాల్లో కోతకు వచ్చిన మామిడికాయలు నేలరాలి రైతులకు వేలాది రూపాయల నష్టం వాటిల్లింది. కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలంలో మినుము పంట పూర్తిగా నానిపోయి మొక్క వచ్చే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వడ్లమన్నాడు గ్రామంలో మినుము కాడలను పోగుచేసి పరదాలు కప్పారు. మరికొన్ని గ్రామాల్లో పంట పూర్తిగా నీట మునిగింది. కంచికచర్ల, కంచికచర్ల, పరిటాల తదితర గ్రామాల్లో రోడ్లపైకి నీరు ప్రవహించింది. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షం, మురుగు నీరు జుజ్జూరు రోడ్డుపై ప్రవహించింది. బస్టాండ్ వద్ద నుండి భావనా థియేటర్ సెంటర్ వరకు రోడ్డుపై మూడడుగుల మేర నీరు పారింది. దీంతో పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. బస్టాండ్ ఆవరణ చెరువును తలపించింది.

ఉధృతంగా వైరా కట్టలేరు వాగు

తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురవడంతో నందిగామ మండలం దాములూరు కూడలి వద్ద వైరా కట్టలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయినా కొందరు వాహనదారులు ప్రమాదకర స్థితిలో రాకపోకలు సాగిస్తున్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : రైతు, కౌలు రైతు సంఘం నేతలు

అకాల వర్షాల కారణంగా నష్టపోయిన మిర్చి, మొక్కజొన్న రైతులకు, కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం, కౌలు రైతు సంఘం నేతల డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన వత్సవాయిలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటను శనివారం వారు పరిశీలించారు. మండలంలో 4 వేల ఎకరాల్లో మొక్కజొన్న దెబ్బతిందని, అధికారులు మాత్రం 750 ఎకరాల్లో మాత్రమే దెబ్బతిన్నట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మొక్కజొన్న కంకి ఎక్కువ శాతం లేత దశలోనే ఉందని, వర్షాల కారణంగా అది ఎండిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారు మాడుగుల రవికి వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో ఎపి రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, తమ్మినేని రాంబాబు, తమ్మినేని రమేష్, జాను కోటయ్య, బి.రాము పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయము, కానుమోలు

బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 07/2023 **తేది : 16-03-2023**

కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, కానుమోలు గ్రామపంచాయతీ నందు 2023-24 సం॥నకు అనగా 1-4-2023 నుండి 31-3-2024 వరకు ఈ దిగువ తెలిపిన పనులు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై పనిచేయుటకు గాను వ్యక్తి సేవలు వినియోగించుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 24-3-2023వతేదీ ఉదయం 10-30 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 12.30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండర్లు నందు పాల్గొనదలచిన వారు ధరావత్తు చెల్లించి రశీదును టెండరుకు జతపరిచి టెండరు దాఖలు చేయవలెను. మిగిలిన విషయములు ఆఫీసు పనిచేయువేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	వ్యక్తుల సంఖ్య	కాలము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణ	ఇద్దరు	1-4-2023 నుండి 31-3-2024 వరకు	ఒక్కొక్కరికి 1000-00
2.	పారిశుధ్యం నిర్వహణ	నలుగురు	"	ఒక్కొక్కరికి 1000-00
3.	వీధి దీపముల నిర్వహణ	ఒకరు	"	ఒక్కొక్కరికి 1000-00

గమనిక : గ్రామపంచాయతీ నిధులను బట్టి జీతములు ఇవ్వబడును. మరియు సదరు టెండర్లు గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సం॥ శ్రీమతి ఎనికేపల్లి సీతమ్మ
సర్పంచ్
కానుమోలు గ్రామపంచాయతీ.

సం॥ పి.ఉమామహేశ్వరరావు,
పంచాయతీ కార్యదర్శి
కానుమోలు గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయతి కార్యాలయము, మంటాడ

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. నిల్/2023 **తేది:18-3-2023**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, మంటాడ గ్రామపంచాయతి పరిధిలో 2023-2024 సం॥మునకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ తెల్పిన పనులు నిర్వహించుటకు గాను ది. 23-03-2023న ఉదయం గం. 11.00 పంచాయతి కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు హాజరైన టెండరు దారుల సమక్షంలో గం. 2.00 లకు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు కార్యాలయము పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	మంచినీటి సరఫరా నిర్వహణకు గాను ట్యాంక్ ఆపరేటర్లుగా 4 వ్యక్తుల సేవలు, డైరెక్ట్ పంపింగ్ నిర్వహణకు 3 వ్యక్తుల సేవలు వీధిదీపముల నిర్వహణకు (ఎలక్ట్రిషియన్) 1 వ్యక్తి సేవలు పైపులైను నిర్వహణకు ప్లంబర్ గా 1 వ్యక్తి సేవలు వీధి దీపములు ఆన్ ఆఫ్ చేయుటకు, మెయిన్ స్విచ్‌లు ఆపరేట్ చేయుటకు 1 వ్యక్తి సేవలు, పారిశుధ్య నిర్వహణకు 1 వ్యక్తి సేవలు (మొత్తము 11 పోస్టులకు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

గమనిక: గతంలో ఈ పంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ ఇవ్వబడును. టెండర్లను తిరస్కరించుటకు, నిర్వహించుటకు పూర్తి అధికారం పంచాయతీ వారికి కలదు.

(సం) కె.బి.వి.ఎన్.ఎం.స్వామి
పంచాయతి కార్యదర్శి
గ్రామ పంచాయతి, మంటాడ.

గ్రామ పంచాయతి కార్యాలయము, ఈదులమద్దాలి

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. 22/2023 **తేది:18-3-2023**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, ఈదులమద్దాలి గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు ది. 01-4-2023 నుండి ది. 31-3-2024 వరకు పనిచేయుటకు ది. 24-3-2023 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 12.30 గం.ల నుండి 2.00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4.00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై కండ్రిక నందు గల రక్షిత మంచినీటి సరఫరా పథకమునకు ట్యాంకు నిర్వహణ పనులకు - 2 (ఇద్దరు వ్యక్తుల సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై పారిశుధ్య నిర్వహణ పనులకు -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
3.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై వీధి దీపముల ఎలక్ట్రీషియన్ పనులకు -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గ్రామపంచాయతీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 2) పంచాయతీ నిధులు నిల్వలు బట్టి సొమ్ము చెల్లించబడును. 3) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. 4) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 5) సింగిల్ టెండర్లు ఆమోదించబడవు.

సం॥ శ్రీమతి వంగ హిమబిందు విష్ణుకుమారి
సర్పంచ్
గ్రామపంచాయతీ, ఈదులమద్దాలి.

సం॥ చాగంటిపాటి ఆంజనేయులు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, ఈదులమద్దాలి

గ్రామ పంచాయతి కార్యాలయము, పెదపారుపూడి

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. /2023 **తేది:18-3-2023**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, పెదపారుపూడి గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు ది. 01-4-2023 నుండి ది. 31-3-2024 వరకు పనిచేయుటకు ది. 24-3-2023 వ తేదీ శుక్రవారం ఉదయం 10.30 గం.ల నుండి 12.00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు 12.00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై కండ్రిక నందు గల రక్షిత మంచినీటి సరఫరా పథకమునకు ట్యాంకు నిర్వహణ పనులకు - 2 (ఇద్దరు వ్యక్తుల సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై పారిశుధ్య నిర్వహణ పనులకు -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
3.	కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై వీధి దీపముల ఎలక్ట్రీషియన్ పనులకు -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-

నోట్ : 1) గ్రామపంచాయతీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 2) పంచాయతీ నిధులు నిల్వలు బట్టి సొమ్ము చెల్లించబడును. 3) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. 4) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 5) సింగిల్ టెండర్లు ఆమోదించబడవు.

సం॥ శ్రీమతి చప్పిడి సమీరా
సర్పంచ్
గ్రామపంచాయతీ, పెదపారుపూడి

సం॥ చాగంటిపాటి ఆంజనేయులు
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, పెదపారుపూడి

పోలీసులకు బకాయిల విడుదలపై హర్షం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

ఏపీ ప్రభుత్వం రాష్ట్ర పోలీసులకు బకాయిలు విడుదల చేయటం పట్ల పోలీస్ అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ఎండి మస్తాన్ ఖాన్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసు సిబ్బందికి గత కొంత కాలంగా నిధులు మంజూరై విడుదలలో జాప్యం జరిగిందన్నారు.

మాట్లాడుతున్న ఎండి మస్తాన్‌ఖాన్

పెండింగ్ నిధుల విడుదల పట్ల సిఎం జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర డిజిపి ఈ నెల చివరి వరకు పోలీసులకు విడుదల కావాల్సిన బకాయి నిధులను మంజూరు, విడుదలకు ప్రత్యేక శ్రద్ధ కనపరచి నిధులు విడుదల చేయించారన్నారు. గడచిన నాలుగు రోజులుగా ప్రాధాన్యత రీత్యా మెడికల్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఎపి ప్రభుత్వ జీవిత భీమా క్లయిమ్, లోను నిధులు, జనరల్ ప్రావిడెంట్ ఫండ్ లోన్లు, క్లయిములు, ప్రయాణ భత్య నిధులు, సంపాదిత, అదనపు సంపాదిత శెలవు బిల్లులు రాష్ట్ర ఖజానా శాఖకు సిఎఫ్ఎమ్ఎస్ సర్పించి, బిల్లులకు నిధులు మంజూరు చేయటంలో ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ కనపరచిన డిజిపి కె.వి.రాజేంద్రనాథరెడ్డికి రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు జి.జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి పేషెంట్లను అవమానిస్తే శిక్షార్హులు

చైల్డ్ ఫండ్ ఇండియా డిఆర్‌పి సురేష్

ప్రజాశక్తి - గుడివాడ

హెచ్ఐవి పేషెంట్లను అవమానించినా, అంటు రోగమని దూషించినా, వివక్షతకు గురిచేసిన వారు 2017 చట్ట ప్రకారం

మాట్లాడుతున్న డిఆర్‌పి సురేష్

శిక్షించబడతారని చైల్డ్ ఫండ్ ఇండియా డిఆర్‌పి లండ సురేష్ అన్నారు. ఎపి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా వారి ఆధ్వర్యంలో గుడివాడలోని సీఐటీయూ కార్యాలయంలో హెచ్ఐవి పేషెంట్లకు న్యూట్రిషన్ ఫుడ్ శనివారం అందించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పౌష్టిక ఆహారం, ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలన్నారు. గుడివాడ ఏరియా హాస్పిటల్ టీ బి వార్డ్ సూపర్వైజర్ టీబీ వ్యాధి వ్యాపించే విధానం గురించి వివరించారు. ఏ ఆర్ టి కౌన్సిలర్ మూర్తి మాట్లాడుతూ హెచ్ఐవి రోగులు క్రమం తప్పకుండా మందులు వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా సూపర్వైజర్ పొలిమేర వెంకటేశ్వరరావు, సిఐటియు డివిజన్ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం సిఎల్ డబ్ల్యూలు, హెచ్ఐవి పేషెంట్లు పాల్గొన్నారు.

20న ధర్నా జయప్రదానికి వినతి

ప్రజాశక్తి - మొవ్వ

ఆఫ్‌లైన్‌లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆన్ లైన్ చేయాలని, ఆర్బికేలలో తగినన్ని గోనేసంచులు అందుబాటులో ఉంచాలని,ధాన్యం బకాయిలు, హమాలీ,రవాణా చార్జీలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కష్ణాజిల్లా కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల20 న మచిలీపట్నం కలక్టరేట్ వద్ద తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఏపి కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు కోరారు.

కొనుగోళ్లు జరపాలని ధాన్యం రైతుల నిరసన

ప్రజాశక్తి-పెదపారుపూడి

రాష్ట్రప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎపి కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు డిమాండ్‌చేశారు. శనివారం మండల కేంద్రమైన పెదపారుపూడి కౌలు రైతులకు కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం రంగారావు మాట్లాడుతూ ఈనెల 20న ఉదయం 10 గంటలకు మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. విత్తనం నుండి కొనుగోలు వరకు ప్రభుత్వ బాధ్యత తీసుకుంటుందని ధాన్యం కోసమే ఆర్బికేలు ప్రారంభించామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారన్నారు. ధాన్యం కొనుగోళ్లు పూర్తిస్తాయిలో జరక్క రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సర్వర్లు పనిచేయకపోవడంతో రెండు నెలలు క్రితం ప్రభుత్వమే ఆన్లైన్లో కొనుగోలు చేసింది కానీ ఆ ధాన్యం నేటికీ ఆన్ లైన్ చేయకపోవడంతో డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. జిల్లావ్యాప్తంగా 40 వేల టన్నులు ఆఫ్ లైన్‌లో కొనుగోలు చేసినా ఆన్ లైన్ చేయకపోవటంతో రైతులకు డబ్బులు వచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. రైతుల వద్ద ఉన్న ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు తుమ్మల కోటేశ్వరరావు, కె.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీచేస్తున్న పంచకర్ల రంగారావు

పాములపాడులో రైతుల ఆందోళన

మండలంలోని పాములపాడు ఆర్ బి కే కేంద్ర వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పెద్ద ఎత్తున రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం అమ్మిన నగదు రైతుల ఖాతాలో జమ చేయటం లేదంటూ ఆందోళన నిర్వహించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని అమ్మి మూడు నెలలు గడుస్తున్నా నగదు రాకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు సంక్షేమ పథకాలు ఇస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం రైతుల గోడు వినపడటం లేదా అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. ధాన్యం అమ్మిన రైతుల వివరాలు ఆన్లైన్ చేయకపోవటంపై మండిపడ్డారు. అసమర్థ పాలన చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో గద్దె దింపుతామని రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతుల ఖాతాలో నగదు జమ చేయాలని కోరారు. కార్యక్రమంలో పాములపాడు సచివాలయ పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

వినతిపత్రాన్ని అందజేస్తున్న రైతులు

సింహాద్రిపై విమర్శలు సిగ్గుచేటు : దిడ్ల

అవనిగడ్డ : అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబును కిరాయి హంతకులు విమర్శించడం సిగ్గుచేటైన విషయమని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దిడ్ల కిరణ్ విమర్శించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యేకు ఆన్‌లైన్‌కు ఆఫ్‌లైన్‌కు తేడా తెలియదంటూ మాట్లాడుతున్నారన్నారు. ఆ తేడా తెలియకుండానే నియోజకవర్గంలో ఇన్ని వేల టన్నుల ధాన్యాన్ని ఆర్బికేకి ధాన్యాన్ని తోలి రైతుల కుటుంబాల్లో ఆనందం ఎలా చూస్తున్నారని ప్రశ్నించారు.కొన్ని సాంకేతిక కారణాలతో కొన్ని సందర్భాలలో ఆలస్యం జరుగుతుందన్నారు. దానిని సాకుగా చూపిస్తూ రాజకీయం చేసుకుంటూ అబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. చింతలమడ గ్రామ ప్రజల ప్రమాద సంఘటనలో మృతుల కుటుంబాలకు పరిహారం వచ్చేలా ఎమ్మెల్యే కృషిచేశారన్నారు.

ఉగాదికి గృహ నిర్యాణలు పూర్తి చేయాలి : రాజ్యలక్ష్మి

గుడివాడ : జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి ఉగాదికి గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని ముడా ప్రతేక అధికారి రాజ్యలక్ష్మి మండల స్థాయి అధికారులను అదేశించారు. శనివారం స్థానిక గుడివాడ రూరల్ మండల కార్యలయంలో గృహ నిర్మాణ పురోగతిపై ముడా వైస్ చైర్మన్, మండల స్పెషల్ ఆధికారి కంభంపాటి రాజ్యలక్ష్మి అధ్యక్షతన మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉగాది నాటికి మండలానికి కేటాయించబడిన 447 కంప్లీషన్ టార్గెట్‌లో ఇంకా పూర్తి చేయవలసిన 143 ఇళ్లు పూర్తయ్యే విధంగా కృషిచేయాలన్నారు. గ్రామాల వారీగా యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని ప్రతిరోజూ లబ్ధిదారులను చైతన్యపర్చే విధంగా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడివాడ తహశీల్దార్ కె.ఆంజనేయులు, హౌసింగ్ డిఇ రామోజీ నాయక్, ఇఓపిఆర్‌డి. వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఇన్‌చార్జి డి.పృథ్వీ, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజ్యలక్ష్మి

డాక్టర్ కెకెఆర్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

గుడివాడ : సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో గతంలో విజయవాడలో నిర్వహించిన మ్యాథ్స్ బి సెంకండ్ లెవల్ ఎగ్జామ్స్‌లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. శనివారం స్థానిక కెకెఆర్ గౌతమ్ స్కూల్‌లో ఈ సందర్భంగా ప్రిన్సిపల్స్ సత్యారామ్, జ్యోతి, జబ్రీఆలు మాట్లాడారు. మాథ్స్ లెవెల్ ఎగ్జామ్స్‌లో ప్రతిభ కనబర్చిన పి.మనస్వి, ఇ.కార్తికేయ, ఎం.నీరజ్‌కుమార్, బి.గురుదీపక్‌రెడ్డి, వి.వి.కౌషిక్‌రెడ్డి, పి.నవదీపులను ఈనెల 28న జరిగే ఫైనల్ లెవల్‌కు అర్హత సాధించారన్నారు. అనంతరం పిన్సిపల్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

3 నుండి ఓపెన్ స్కూల్ పరీక్షలు : డిఇఓ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఏప్రిల్ 3 నుండి 17 వరకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి తాహెరా సుల్తానా ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి (ఓపెన్ స్కూల్) పరీక్షల నిర్వహణకు జిల్లాలో 5 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గుడివాడలో మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం హైస్కూలు, గన్నవరంలో జడ్ పి గరల్స్ హైస్కూలు, మచిలీపట్నంలో కెకెఆర్ గౌతం ఇంగ్లీషు మీడియం హైస్కూలు, (పరాసుపేట), సెంట్ జాన్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు (సుకర్లాబాద్), మొవ్వలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేశామన్నారు. ఇంటర్ (ఓపెన్ స్కూలు) పరీక్షల నిర్వహణకు 7 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. వాటి లో గుడివాడలో ఫ్రాన్సిస్ బియాంకి ఇంగ్లీషు మీడియం. హైస్కూలు ఏలూరు రోడ్డు), ఆతుకూరులో ఆర్పి హైస్కూలు, మచిలీపట్నంలో భాష్యం స్కూలు (పరాసుపేట), నారాయణ ఇంగ్లీషు మీడియం హైస్కూలు, (అంబేద్కర్ భవన్ వద్ద ఈడేపల్లి), చైతన్య టెక్నో స్కూలు (భాస్కరపురం),లిటిల్ ఫ్లవర్ దిలీదర్ హైస్కూలు (పరాసుపేట) మరియు మొవ్వలో జడ్పి హైస్కులులో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.

ఆసరాతో జీవనోపాధి మెరుగుపర్చుకోవాలి

డిఆర్‌డిఎ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ జి.కృష్ణంరాజు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

రాష్ట్రపభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ ఆసరాతో ప్రజలు జీవనోపాధిని మెరుగుపర్చుకోవాలని డిఆర్‌డిఎ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ జి.కష్ణంరాజు తెలిపారు. శనివారం రొయ్యూరు గ్రామంలో సర్పంచ్ నిమ్మగడ్డ ప్రభుదాస్, క్లస్టర్ కోఆర్డినేటర్ నాగమల్లేశ్వరి, వివో ఏ.పూజిత ఇంటింటికి తిరిగి ఆసరా ముఖ్య ఉద్దేశం సభ్యులందరికీ తెలిపారు. ఆసరాలో మొదటి, రెండు, మూడో

అర్హత పత్రాలను అందజేస్తున్న ఎపిఎం కృష్ణంరాజు

విడతల్లో సభ్యులకు ఎన్ని డబ్బులు వచ్చాయో వివరించారు. ఆసరా ద్వారా వచ్చిన డబ్బులతో సుస్థిర జీవనోపాధి ఎలా సాధించాలో సభ్యులకు తెలిపారు. బ్యాంకు లింకేజీలు, స్త్రీనిధి, ఉన్నతి ద్వారా సభ్యులకు లోన్లు ఇస్తామని తెలిపారు. మండలంలో మొత్తం 810 సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు ఉన్నాయని వీటికి గాను మూడో విడత ఆసరాలో భాగంగా రూ.8,13,676,54 వచ్చాయన్నారు. ఈనెల 25న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేస్తారని తెలిపారు. ఆసరా అర్హత పొందిన సభ్యులంతా స్వయంగా జీవనోపాధి పొందాలని తెలిపారు.

ఆదర్శప్రాయులు మధ్యాహ్న భోజన ప్రదాతలు

ప్రజాశక్తి-పెదన

పెడనలోని శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాతల సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన వంద రోజుల మధ్యాహ్న భోజన పథకం నవంబరు 14 న ప్రారంభించి మార్చి నెల రెండో తేదీ వరకూ మొత్తం 84 రోజుల పాటు విద్యార్థులకు ఉచితంగా అందించడానికి సహాయ సహకారాలు అందించిన పెడన, మండపేట పరిసర ప్రాంతాల సేవాసహృదయులందరికీ లైబ్రరియన్ అధ్యాపకులు పేరుశెట్టి నాగ రవి తెలిపారు. ముందుగా అనుకున్న విధంగా 100రోజుల పనిదినాలు పూర్తి చేయలేకపోయామని ఈలోగా విద్యార్థులు పరీక్షలకు రావడంతో కార్యక్రమాన్ని నిలిపేశామని కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ చంద్రశేఖర రామారావు తెలిపారు. ఈకార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతిఒక్కరికి హదయ పూర్వక అభినందనలు తెలిపారు. వచ్చే ఏడాది కూడా ఇదే రకమైన సహాయ సహకారాలను గ్రామస్తులు అందించాలని కరోరారు. తద్వారా కళాశాల ప్రగతికి తోడ్పాటునందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తోటి అధ్యాపకులకు కూడా సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

20న కొత్తూరు రిజర్వ్ ఫారెస్ట్‌ను సందర్శించనున్న జాయింట్ యాక్షన్ కమిటీ

- కొత్తూరు తాడేపల్లి, జక్కంపూడి, పి నైనవరంలో అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై తనిఖీ

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్‌జిటి) ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారి, ఎన్టీఆర్ విజయవాడ జిల్లా కలెక్టర్‌తో కూడిన జాయింట్ యాక్షన్ కమిటీ ఈ నెల 20న విజయవాడ రూరల్ కొత్తూరు రిజర్వ్ ఫారెస్ట్‌లో జరిగిన అక్రమ మైనింగ్ ప్రాంతాలను సందర్శించనుంది. కొత్తూరు తాడేపల్లి రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని కొత్తూరు, తాడేపల్లి, జక్కంపూడి, పి నైనవరం గ్రామాల పరిధిలో జరిగిన అక్రమ మైనింగ్ కార్యకలాపాలను ఈ కమిటీ తనిఖీ చేయనుంది. రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని పలు గ్రామాలలో అక్రమ మైనింగ్ జరిగిందంటూ గన్నవరం మండలం కేసరపల్లికి చెందిన మాజీ సైనికుడు పిల్లి సురేంద్రబాబు ఎన్‌జిటిలో ఒఎ నంబర్ 53/2023 పిటిషన్‌ను దాఖలు చేశారు. విచారణ అనంతరం ఆయా గ్రామాలలో అక్రమ మైనింగ్ జరిగిన ప్రదేశాలను తనిఖీ చేసి రెండు నెలలో నివేదిక సమర్పించాలని ఎన్‌జిటి ఆదేశించింది. ఆ మేరకు జాయింట్ యాక్షన్ కమిటీ ఈ నెల 20న మధ్యాహ్నం 2.30 గంటలకు అటవీ ప్రాంతంతోపాటు అక్రమ మైనింగ్ జరిగిన ప్రదేశాలను పరిశీలించనుంది.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని చెరువు బజార్ నందు శ్రీ సీతారామ మందిరం చిన్న రామాలయం నందు శ్రీ హనుమత్ సీతారామచంద్ర లక్ష్మణ స్వామి వారి ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమలభాను శనివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను వియ్యంకులు చిట్యాల గ్రామ నాయకులు మారెళ్ళ పుల్లారెడ్డి కుమారుడు మారెళ్ళ విజయ నరసింహారెడ్డి సతీమణి పద్మ ప్రియాంక ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

బాల్యవివాహాలు, మత్తు పదార్థాలపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : బాల్య వివాహాలు, బాలలపై వేధింపులు, మత్తుపదార్థాలు లేని సమాజాన్ని కలిసి నిర్మిద్దామని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత అన్నారు. శనివారం కొత్తూరు తాడేపల్లిలో చైల్డ్ లైన్ -1098,ఫోరం ఫోర్ చైల్డ్ రైట్స్, స్థానిక సచివాలయం, మహిళ పోలీసు, మహిళా శిశు సంక్షేమశాఖల సమన్వయంతో 'బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణలో పాత్ర' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. చైల్డ్ లైన్ -1098 జిల్లా కోఆర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ సమాజంలో బాలల సమస్యల పట్ల అవగాహన కల్గించి యువతలో చైతన్యం తీసుకొని రావడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఎక్కడైన ఎప్పుడైన బాలలు ఆపదలో ఉంటే వెంటనే చైల్డ్ లైన్ -1098 కి గాని, పోలీసు -100/112, ఉమెన్ హెల్ప్ లైన్ -181 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. మహిళా పోలీస్ అరుణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యాక్రమంలో పంచాయతి కార్యదర్శి మురళి మోహన్, చైల్డ్ లైన్ సెంటర్ కోఆర్డినేటర్ నాగ రాజు, ఐసీడీఎస్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు.

22న ఉగాది సాంస్కృతిక సంబరాలు

- 78 కళా సంస్థల సన్నాహాలు

ప్రజాశక్తి - విజయవాడ : జాషువా సాంస్కృతిక వేదిక, 78 కళాసంస్థల ఆధ్వర్యాన ఈనెల 22వ తేదీ ఉదయం 9 గంటలకు ఉగాది సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా ఉగాది సాంస్కృతిక సంబరాల ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు, వేదిక కార్యదర్శి గుండు నారాయణరావు మాట్లాడుతూ విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె), బాలోత్సవ భవన్, చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియంలలో ఒకేసారి ఐదు వేదికలపై జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో 500 మందికిపైగా పాల్గొం

టారని తెలిపారు. ఈ సంబరాల్లో కవిసమ్మేళనం, చిత్రకళా ప్రదర్శన, ప్రజాపాటకు శాస్త్రీయ నృత్య నీరాజనం, రాజ్యాంగ శ్రవణం, మ్యాజిక్, నచ్చింది ఆడు...వచ్చింది పాడు, సినిమాపాటల కచేరి, మధ్యాహ్నం 2 గంటలకు ప్రపంచ ప్రఖ్యాత మెజీషియన్ క్రాంతికార్ అపూర్వ ఇంద్రజాల ప్రదర్శన, వేమన పద్యాలకు వేసిన బొమ్మల చిత్రమాలిక, పుస్తకావిష్కరణ వంటివిఉంటాయని తెలిపారు. జిజ్ఞాన ఇంటర్ ఫేస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ వై.భార్గవ్, రచయిత సుబ్బు ఆర్.వి, సినీ సంగీత దర్శకులు శ్రీ ప్రేమ్‌జీ, నృత్య విశారద శ్రీ పిళ్లా ఉమామహేశ్వర పాత్రుడు, సిద్ధార్థ లా కళాశాల ప్రిన్సిపాల్ చెన్నుపాటి దివాకర్ బాబు, జైభీమ్ ఏక్సెస్ వ్యవస్థాపకులు జడ శ్రవణ్ కుమార్, విజయవాడ ఫిలిం సొసైటీ అధ్యక్షులు గోళ్ల నారాయణ రావు, హెచ్‌విఆర్‌ఎస్.ప్రసాద్, కవి, కథకులు కె.ఆనందాచారి, సంగీత విద్వాంసులు బూసురుపల్లి వెంకటేశ్వర్లు, సాహిత్య విశ్లేషకులు బాలాంత్రపు ప్రసున్న పాల్గొంటారని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో ఎ.సునీల్ కుమార్, కొప్పుల అశోక్, కొల్లూరి వెంకట్, పర్చూరి అజయ్, పి.ఐజాక్ న్యూటన్, పల్లికొండ శ్రీనివాసరావు, చంద్రిక, ఎ.గుప్తా, నిమ్మగడ్డ కోటేశ్వరరావు, జి.అశోక్‌కుమార్, బొర్రా నరేన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో అద్భుత సంస్కరణలు

- ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత విద్యారంగంలో అద్భుతమైన సంస్కరణలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కే. హేమచంద్రారెడ్డి అన్నారు. ఏపీ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల ఫైనల్స్‌ను నగరంలోని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. రాయల సీమ, విశాఖపట్నం, అమరావతి రీజియన్స్ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ఫైనల్స్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య కే. హేమచంద్రారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసే అనేక నూతన సంస్కరణలను చేపట్టామన్నారు. రాష్ట్రంలో

ఉన్నత విద్యారంగంలో సుమారు 15 లక్షల మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారన్నారు. వారం దరిని పరిశ్రమలకు అనుసం ధానించే విధంగా కోర్సులను రూపకల్పన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు, కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు, మౌరిటెక్ బిజినెస్ హెడ్ వీ. భానుసాయిప్రతాప్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, అధ్యాపకులు ఎన్. హేమంత్ కుమార్, వీ. శైలజ తదితరులు పాల్గొన్నారు.

సరికొత్తగా మెన్ ఆఫ్ ప్లాటినం ఆభరణాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మెన్ ఆఫ్ ప్లాటినం పేరుతో ఆకర్షణీయమైన ఆభరణాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ప్లాటినమ్ షోరూమ్ అధినేత రాజశేఖర్ .కె. ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాటినమ్ చైన్‌లు, రిస్ట్‌వేర్, నెక్‌వేర్, రింగ్‌లతో సహా విస్తృతశ్రేణిలో సరికొత్త డిజైన్లతో ఆభరణాలను తీసుకువచ్చినట్లు తెలిపారు. స్టయిలిష్‌గా ప్రతి ఒక్కరికీ నచ్చే విధంగా ప్లాటినమ్ ఆభరణాలను అందించడంలో ప్లాటినమ్ షోరూమ్ అగ్రభాగాన ఉంటుందని తెలిపారు.

చండీయాగం కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - భవానీపురం : శ్రీదేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు ఆధ్వర్యంలో జరగనున్న సహస్ర చండీ యాగానికి తన వంతు సహకారం అందిస్తానని ఎన్టీఆర్ జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు బొమ్మసాని సుబ్బారావు హామీ ఇచ్చారు. శనివారం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు గొల్లపూడిలోని బొమ్మసాని సుబ్బారావు కార్యాలయంలో ఆయన్ని కలిసి చండీ యాగానికి రావాల్సిందిగా ఆహ్వానం పలికారు. యాగం క్రతువుని గూర్చి వివరించారు. బొమ్మసాని చేతుల మీదుగా చండీ యాగం కరపత్రాలు ఆవిష్కరించారు. పీఠాధిపతి కరుమారి దాసుతో పాటుగా శక్తిపీఠం ట్రస్ట్ కోశాధికారి జ్ఞానేశ్వర్, సభ్యులు నీలకంఠరావు, శివ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి - గంపలగూడెం : ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని టిడిపి నాయకులు, మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్ ఆరోపించారు. శనివారం తోటమూలలో మండల తెలుగుదేశంపార్టీ విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. రాష్ట్రంలో రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతులను అధోగతి పాలు చేశారని వివరించారు. మొత్తంగా రాష్ట్రంలో వైసీపీ పాల నకు కాలం చెల్లిందని ఆయన ఉద్ఘాటించారు. సీనియర్ నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు పాల్గొన్నారు

సమగ్రాభివృద్ధికి ప్రతీక రాష్ట్ర బడ్జెట్ : ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సర్వజన సంక్షేమానికి ప్రతీక ఏపీ బడ్జెట్ అని జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పేదల సంక్షేమలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజీలేని వైఖరిని అవలంబిస్తున్నారని స్పష్టం చేశారు. ఇదే సందర్భంలో ఏపీ సర్వతోముఖాభివద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి రూ.2,79,279.27 కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టడాన్ని ఆయన స్వాగతించారు. అన్ని రంగాలకు సముచిత ప్రాధాన్యమిస్తూ బడ్జెట్లో కేటాయింపులు చేశారన్నారు. ఎన్నికల హామీ నవరత్నాలు అమలుకు ప్రభుత్వం బడ్జెట్ లో ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీ, కాపు, ఈబీసీ వర్గాల అభ్యున్నతికి బడ్జెట్ లో పెద్దపీట వేశారన్నారు. పేదల సొంతింటి కల సాకారం కోసం రూ.6,291 కోట్లు కేటాయించారన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.